TELTEL/2023/88710

# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

www.telanganamuchatlu.in

వరంగల్ సంపుటి : 2 సంచిక : 15 బుధవారం 18 - 09 - 2024 పేజీలు : 08 వెల : 5 www.telanganamuchatlu.in






# నియంత పాలనలో మగ్గిన తెలంగాణ

- పదేళ్ల నియంతృత్వ సంకెళ్లు తెంచాం
- మాది ఫామ్‌హౌజ్ పాలన కాదు
- ప్రజాపాలనోత్సవంలో సిఎం రేవంతరెడ్డి
- అమరుల స్థూపం వద్ద నివాళి..
- పరేడ్ గ్రౌండ్స్‌లో జెండా ఆవిష్కరణ

హైదరాబాద్, (సెప్టెంబర్ 17) : గడిచిన పదేళ్లు నియంత పాలనలో తెలంగాణ మగ్గిపోయిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు.



2లో

# బాలాపూర్ లడ్డూ మరో రికార్డు

- అత్యధికంగా 30లక్షల ఒకవేయికి వేలం
- పోటీపడి దక్కించుకున్న బిజెపి నేత కొలను శంకర్ రెడ్డి
- లడ్డూను ప్రధాని మోడీకి అంకితమిస్తున్నట్లు ప్రకట



హైదరాబాద్, (సెప్టెంబర్ 17) : బాలాపూర్ గణపతి లడ్డూ మరోసారి రికార్డు ధర పలికింది. ప్రతి సంవత్సరం కొత్త రికార్డులు సృష్టించుకొని బాలాపూర్ గణెళిష్ లడ్డూ పైపైకి వెళ్తోంది. ఈసారి కూడా అందరి అంచనాలకు తగ్గట్టుగానే పోటాపోటీగా వేలం సాగింది. కొత్తగా తీసుకొచ్చిన రూల్ ప్రకారం ముందుగా గతేడాది లడ్డూ అమ్ముడుపోయిన ధర డబ్బులు డిపాజిట్ చేస్తేనే ఈసారి వేలంలో పాల్గొనే అవకాశం ఇచ్చారు. అందుకే చాలా తక్కువ మంది ఈ డబ్బులు డిపాజిట్ చేసి వేలంలో పాల్గొన్నారు. గతేడాది 27 లక్షలకు లడ్డూ వేలంలో అమ్ముడుపోయింది. దీంతో ఆ 27 లక్షలు డిపాజిట్ చేసిన కొద్ది మంది మాత్రవే ఈ వేలంలో పాల్గొన్నారు. గతేడాది ఆక్షన్‌లో

మిగతా 2లో...



## ఢిల్లీ సీఎంగా అతిషి

### స్పందించిన స్వాతి

న్యూఢిల్లీ, (సెప్టెంబర్ 17) : ఢిల్లీ ముఖ్యమంత్రిగా అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా చేయనున్నట్లు ప్రకటించారు. దీంతో ఆయన వారసులుగా అతిషిని ఎంపిక చేస్తూ ఆమ్ ఆద్మీ పార్టీ ఏకగ్రీవ నిర్ణయం తీసుకుంది. ఆప్ నిర్ణయంపై ఆ పార్టీ రాజ్యసభ సభ్యురాలు స్వాతి మలివాల్ స్పందించారు. అతిషి కేవలం డమ్మీ సీఎం అని ఆమె పేర్కొన్నారు. ఉగ్రవాది అఫ్జల్ గురు విషయంలో

మిగతా 2లో...

## సుప్రీంకోర్టు సంచలన తీర్పు




బుల్డోజర్ జస్టిస్ పేరుతో నేర కార్యకలాపాలకు పాల్పడినట్లు అనుమానిస్తున్న వారి ఇళ్లు, నిర్మాణాలను కూల్చివేయడంపై దేశ అత్యున్నత న్యాయస్థానం సంచలన తీర్పునిచ్చింది. కోర్టు అనుమతి తీసుకున్న తరువాతే కూల్చి వేతలు చేపట్టాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ కూల్చివేతలపై అక్టోబర్ 1వ

మిగతా 2లో...

## మోడీ రాకతో రాజకీయ స్థిరత్వం

- దేశంలో అభివృద్ధి పరుగులు
- రైలు ప్రమాదాల వెనక కుట్రలు కనిపెడతాం
- మోడీ వందరోజుల పాలనపై బుక్‌లెట్ విడుదల
- హోంమంత్రి అమిత్ షా వెల్లడి

న్యూఢిల్లీ, (సెప్టెంబర్ 17) : ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ సర్కారు ఏర్పడి వంద రోజులు దాటిన నేపథ్యంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మాట్లాడుతూ మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ సర్కారు దేశంలో రాజకీయ స్థిరత్వాన్ని తీసుకువచ్చిందన్నారు. అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామని, ప్రజలు వాటికి సాక్ష్యాలుగా నిలిచినట్లు ఆయన పేర్కొన్నారు. అమిత్ షాతో పాటు మంత్రులు అశ్వినీ వైష్ణవ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 100 రోజుల పాలనలో సాధించిన ప్రగతిపై రూపొందించిన ఓ బుక్‌లెట్‌ను అమిత్ షా ఆవిష్కరించారు. పదేళ్ల అభివృద్ధి, భద్రత, సంక్షేమం తర్వాత ప్రజలు మూడవ సారి బీజేపీ మిత్ర కూటమిని మరోసారి ఆశీర్వదించారని ఆయన పేర్కొన్నారు. గడిచిన 60 ఏళ్లలో ఇలా జరగడం ఇదే మొదటిసారి అని



2లో




## అభివృద్ధిలో తెలంగాణ ముందుకెళ్లాలని ఆకాంక్షిస్తూ

అమరావతి, (సెప్టెంబర్ 17) : తెలంగాణ ప్రజలకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలంగాణ విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశమంతటికీ 1947 ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్య ఫలాలు దక్కినా.. నిజాం పాలనలో ఉన్న హైదరాబాద్ సంస్థానంలోని ప్రజలు ఆ స్వేచ్ఛా వాయువులు పీల్చుకోవడానికి మరో 13 నెలలు వేచి చూడాల్సి వచ్చిందన్నారు. మన దేశపు ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్

మిగతా 2లో...




## ఢిల్లీ పెద్దల మెప్పుకోసమే రాజీవ్ విగ్రహావిష్కరణ

- చేతనైతే ఇచ్చిన హామీలు అమలు చేయండి
- రైతుబంధు వెంటనే ఇచ్చి నిజాయితీ చూపండి
- తెలంగాణ భవన్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ
- తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన కెటిఆర్

హైదరాబాద్, (సెప్టెంబర్ 17) : ఢిల్లీ పెద్దల మెప్పు కోసమే సచివాలయం ఎదుట దివంగత

మిగతా 2లో...

## బద్రీనాథ్ యాత్రకు వెళ్లిన తెలుగు వారు సురక్షితం



న్యూఢిల్లీ, (సెప్టెంబర్ 17) : బద్రీనాథ్ యాత్రకు వెళ్లిన తెలుగు యాత్రికులు సురక్షితంగా ఉన్నారు. యాత్రికులతో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే తెలుగు యాత్రికులకు సంబంధించి ఢిల్లీ ఏపీభవన్ అధికారులతో హోంమంత్రి

2లో

## కౌశిక్ రెడ్డికి మతి భ్రమించింది

హైదరాబాద్ (సెప్టెంబర్ 17) : బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి మతి భ్రమించి మాట్లాడుతున్నారని ఇది సమాజానికి, రాజకీయ నాయకులకు మంచిది కాదని వెంటనే ఒళ్లు దగ్గర పెట్టుకొని రాజకీయం చేసుకోవాలని టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్ పేర్కొన్నారు. ఈ మేరకు గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన

మిగతా 2లో...

## తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా రాణి కుముదిని

హైదరాబాద్, (సెప్టెంబర్ 17) : తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాణి కుముదిని నియమితులయ్యారు. ప్రస్తుత కమిషనర్ పార్థసారధి పదవీకాలం ఈ నెల ఎనిమిదో తేదీతో ముగియడంతో ఆయన స్థానంలో రాణి కుముదిని నియమిస్తూ గవర్నర్ జిష్టుదేవ్ వర్మ ఆదేశాలు జారీ చేశారు. మూడేళ్లపాటు రాణి కుముదిని ఎస్‌ఈసీగా కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 1988 బ్యాచ్‌కు చెందిన కుమిదిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో వివిధ హోదాల్లో బాధ్యతలు నిర్వర్తించారు. కేంద్ర సర్వీసుల అనంతరం తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా విధులు చేపట్టారు. 2023 ఎన్నికలకు ముందు పదవీ విరమణ చేశారు. అప్పటి కెసిఆర్ ప్రభుత్వం ఆమెని తిరిగి అదే హోదాలో కొనసాగించింది. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నూతన ఎస్‌ఈసీ నియామకం ప్రాధాన్యం సంతరించుకుంది.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక



# సంపాదకీయం

## ప్రజాపాలనకు పునాది రైతాంగ సాయుధ పోరు

సెప్టెంబర్ 17.. తెలంగాణ ఆధునిక చరిత్రలో ఒక భావోద్వేగ రోజు. అసంఖ్యాక ఉద్యమాలు, అశేష త్యాగాలు స్మరించుకునే సందర్భం. 1920లో తెలంగాణ భాషా సంస్కృతుల పరిరక్షణకు, సంస్కరణలకు బీజం వేసిన ఆంధ్ర జనసంఘం ఆంధ్ర మహాసభగా మారి ఆ తర్వాత కమ్యూనిస్ట్ పార్టీ నేతృత్వంలో 1946 నుంచి 1951 వరకు సాయుధ పోరాటాన్ని నిర్వహించింది. దశాబ్దాలుగా సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక జీవనంలో ఘనీభవించిన జడత్వాన్ని తొలగించి పెను మార్పులు తీసుకు వచ్చింది. ఈ సందర్భ నేపథ్యాన్ని స్మరించుకుంటూ ఆ పోరు అందించిన ప్రధాన తాత్వికత వివక్ష అంతరాలు లేని, ప్రతి మనిషికి ఒకే విలువ ప్రాతిపదికతో పాలనలో ప్రజలను భాగస్వామ్యం చేయడం, ఈ ఇతివృత్తంతో తెలంగాణలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహించాలని తలపెట్టింది. నిజాం రాచరిక నిరంకుశ పరిపాలనకు వ్యతిరేకంగా, నిజాం సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కావడానికి హైద్రాబాద్ రాజ్య ప్రజలు ప్రాతినిధ్యాలు, సత్యాగ్రహాలు, అంతిమంగా సాయుధ పోరాటంతో తమ విముక్తిని సాధించుకున్న రోజుగా సెప్టెంబర్ 17 నిలిచిపోతుంది. మట్టి మనుషులు నిర్వహించిన ఈ పోరు అందించిన ముఖ్య ఫలితం.. పాలనలో ప్రజల భాగస్వామ్యం. ఈ ప్రేరణతో రాజ్యాంగంలో 73, 74 రాజ్యాంగ సవరణ చట్టాలతో గ్రామ, నగర పంచాయత్ వ్యవస్థలు ఏర్పడ్డాయి. కాంగ్రెస్ పార్టీ ఈ విలీన నేపథ్య చారిత్రాత్మక ఉద్యమాన్ని, ఉద్యమకారులను త్యాగాలను సదా స్మరణలో, స్ఫూర్తిదాయకంగా ఉండడానికి, నూతన తరాలు బాధ్యతాయుతంగా ఉండడానికి అనేక చర్యలు తీసుకుంది. నిజాం రాచరిక కాలంలో తెలంగాణ ప్రజల హక్కుల కోసం నిలబడిన జయసూర్య పేరుతో హెూమియో కళాశాలను ఏర్పాటు చేయడం జరిగింది. పుట్టిన గడ్డ కోసం, అన్నం పెట్టిన భూమి కోసం ఇంటిని పోరాట కేంద్రంగా మార్చిన అగ్నికణిక ఐలమ్మ. భీమ్ రెడ్డి, నల్లా నరసింహ దేవులపల్లి వంటి వీరయోధులను సాకిన తల్లి ఐలమ్మ. ఈ అవ్వ పాత్ర చిరస్మరణీయంగా ఉండడం కోసం సీఎం రేవంత్‌రెడ్డి మహిళా విశ్వవిద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరు పెట్టారు. ప్రకృతి వనరులు సమాజ ఉమ్మడి ఆస్తులు, వాటిని రక్షించడమే ప్రథమ కర్తవ్యం అని చాటి చెప్పిన పోరాటం ప్రేరణతో ప్రభుత్వ ఆస్తులు అన్యాక్రాంతం అవకుండా హైడ్రాను ప్రభుత్వం నిర్వహిస్తున్నది. భాషా సంస్కృతుల పరిరక్షణ ఉద్యమ ఆద్యుడు సురవరం ప్రతాపరెడ్డి పేరును తెలుగు విశ్వవిద్యాలయానికి పెట్టనున్నది. తెలంగాణ రాష్ట్ర సాధన పోరుకు నాటి రైతాంగ ఉద్యమం చోదకశక్తిగా, స్ఫూర్తిగా, ఉత్ప్రేరకంగా పనిచేసిందని గత టీఆర్‌యస్ ప్రకటించింది. ఆ ఉద్యమ అమరుల జయంతి, వర్ధంతులను అధికారికంగా ప్రకటించింది. నాటి ఉద్యమంలో మహిళలు చూపిన దీక్ష, ప్రతిఘటన అసమానమైనవి. తొలినాళ్లలో పోరాటకారులకు అన్నం పెట్టి ఆశ్రయం ఇచ్చిన మహిళలు తమ పాత్రను పెంచుకుని సాయుధ దళ సభ్యులుగా, దళ నేతలుగా పనిచేసారు. దాడులు, ఆత్మరక్షణలో శిక్షణ ఇచ్చిన మోటూరు ఉదయం లలితమ్మ, దళాలలో చురుకైన పాత్ర పోషించిన వజ్రమ్మ, నాగమ్మ, స్వరాజ్యం, ఆరుట్ల కమలమ్మ, దళాలకు వైద్యసేవలు అందించిన అచ్చమాంబ, రజియా లాంటి వేలాది మహిళలు ఈ పోరాటంలో వెన్నుదన్నుగా నిలిచారు. జాతి, భాషా, సాంస్కృతిక ఆధిపత్య ధోరణులను ఈసడించుకునే వారసత్వాన్ని ఈ తెలంగాణ నేల కలిగివున్నది.

## కౌశిక్ రెడ్డికి మతి భ్రమించింది

నాయకుల సమీక్షా సమావేశంలో గౌరీసతీష్ మాట్లాడుతూ... పాడి కౌశిక్ రెడ్డి గతంలో కాంగ్రెస్ పార్టీలో పనిచేశాడని 'నీ స్థాయి ఏమిటో' కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, రాష్ట్ర ప్రజలకు తెలుసని సతీష్ కుమార్ గుర్తుచేశారు. గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కార్పొరేటర్ టికెట్ల బీ-ఫామ్‌లను అమ్ముకున్న చరిత్ర మరిచిపోయావా కౌశిక్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్‌పై మాట్లాడే నైతికహక్కు అర్హత లేదన్నారు. 'నీ ఆరోగ్యం రోజు రోజుకు క్షీణిస్తుంది. వెంటనే ఎర్రగడ్డ ఆసుపత్రికి వెళ్లి వైద్య సేవలు పొందాలి' అని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బద్రీనాథ్ యాత్రకు వెళ్లిన తెలుగు వారు సురక్షితం

సమన్వయం చేశారు. తెలుగు యాత్రికులంతా క్షేమంగా రుద్ర ప్రయాగకు చేరుకున్నట్లు హెూంమంత్రికి ఏపీ భవన్ అధికారులు సమాచారం ఇచ్చారు. రుద్ర ప్రయోగం నుంచి ఈరోజు వారి వారి స్వస్థలాలకు బయలు దేరుతున్నట్లు యాత్రికులు సమాచారం పంపారు. కాగా బద్రీనాథ్ తీర్థయాత్రలో తెలుగు యాత్రికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కున్నారు. నిన్న (సోమవారం) సాయంత్రం గోచార రుద్రప్రయాగ దగ్గర కొండ చరియలు విరిగిపడ్డాయి. కొండచరియలు విరిగిపడడంతో బద్రీనాథ్ రహదారిని అధికారులు మూసివేశారు. ఈ క్రమంలో నిన్నటి నుంచి గోచార రుద్రప్రయాగ వద్ద రోడ్డుపైనే తాడిపత్రికి చెందిన 40మంది యాత్రికులు పడిగాపులు కాస్తున్నారు. ఆహారం, మంచినీరు లభించక ఇబ్బందిపడుతున్న పరిస్థితి. తమ పరిస్థితికి సంబంధించి ఏపీ అధికారులకు యాత్రికులు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన అధికారులు.. యాత్రికులను సంప్రదించారు. స్వయంగా హెూంమంత్రి అనిత యాత్రికులతో మాట్లాడారు. బద్రీనాథ్ యాత్రకు వెళ్లిన యాత్రికులు సురక్షితంగా ఉన్నట్లు సమాచారం అందుకున్న వారి కుటుంబసభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ఢిల్లీ పెద్దల మెప్పుకోసమే రాజీవ్ విగ్రహావిష్కరణ

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని స్థాపించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు. మంగళవారం నాడు తెలంగాణ భవన్‌లో జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను మాజీ మంత్రి ఆవిష్కరించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. గతంలో సోనియాగాంధీని బలిదేవత అని, రాహుల్ గాంధీని ముద్దపప్పు అని తిట్టారని.. ఇప్పుడు వాటిని కవర్ చేసుకోవడానికి రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజీవ్ గాంధీ కంప్యూటర్ కనిపెట్టాడని రేవంత్ రెడ్డి చెప్తున్నారని... కంప్యూటర్ కనిపెట్టిన ఛార్లెస్ బాబేజ్ ఆత్మ ఎక్కడున్నా బాధపడుతుందంటూ ఎద్దేవా చేశారు. మీకు చేతనైతే హామీలు అమలు చేయండి.. 420 అడ్డగోలు హామీలు అమలు చేయండి. చేతనైతే రైతుబంధు ఇవ్వండి వానాకాలంకు 14 రోజులే మిగిలింది. చేతనైతే కరెంటు సరిగా ఇవ్వండి. చేతనైతే పింఛన్లు, మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చండి. రేవంత్ రెడ్డి చేతనైతే మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చండి అంటూ హితవుపలికారు. పోలీస్ బండ్లల్లో డీజిల్ పోయడానికి నిధులు ఇవ్వడంలేదని విమర్శించారు. రామగుండంలో రూ.2 కోట్లు డీజిల్ బిల్లులు పెండింగ్ ఉన్నాయన్నారు. అక్కడ బంకు వాళ్లు పోలీస్ బండ్లకు డీజిల్ పోయడం లేదని తెలిపారు. ఇంకో 14 రోజుల్లో వర్షాకాలం ముగుస్తుందని.. ఇప్పటికీ రైతు భరోసా ఇవ్వలేదని మండిపడ్డారు. అధికారంలోకి రాగానే పెన్షన్ రూ.4000 అన్నారు అది లేదని.. మహిళలకు రూ. 2500 అన్నారని.. చేతనైతే అది ఇవ్వండి అంటూ వ్యాఖ్యలు చేశారు. సంవత్సరంలో 2 లక్షల ఉద్యోగాలు అని రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి అన్నారని... 9 నెలలు అయిపోయిందని ఉద్యోగాల ప్రస్తావన లేదని... చేతనైతే ఇవ్వని చేసి చుపెట్టాలన్నారు. ఈ రాష్ట్రంలో ఇంతవరకు పాలన అనేది లేదని..కానీ రేవంత్ రెడ్డి ఇవాళ ప్రజపాలన దినోత్సవం జరుపుతున్నారని మాజీ మంత్రి మండిపడ్డారు. గురుకులాల్లో విద్యార్థులు విష ఆహారం తిని అవస్థలు పడుతున్నారని తెలిపారు. గురుకుల విద్యార్థినులపై అఘాయిత్యాలు జరుగుతున్నాయన్నారు. గురుకుల టీచర్లను 2500 మందిని తీసీ పక్కన పెట్టారన్నారు. రాష్ట్రంలో పారిశుధ్యం పడకేసిందని.. ఎక్కడ చూసినా చికెన్ గున్యాలు, డెంగ్యూలు, విష జ్వరాలు ప్రబలుతున్నాయన్నారు. ప్లలెల్లో ప్రజలు దోమల బారిన పడుతున్న పిచికారి లేదన్నారు. హోంగార్డులకి జీతాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ పెట్టే విధంగా పరిస్థితి ఉందన్నారు. ఏ ఇంట్లో చూసినా పిల్లలు జ్వరాల బారిన పడి బాధపడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఎన్ని సమస్యలు ఉంటే ఇవన్నీ పట్టించుకోకుండా కేవలం కేసీఆర్‌ను బీఆర్ఎస్ నాయకులను తిట్టడమే రేవంత్ రెడ్డి పనిగా పెట్టుకున్నారని కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మరోవైపు సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్త నిరసనలకు కేటీఆర్ పిలునిచ్చిన విషయం తెలిసిందే. ముందుగా తెలంగాణ భవన్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి నిరసన తెలిపారు కేటీఆర్. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకల్లో మాజీ మంత్రులు మల్లారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, గంగుల కమలాకర్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నేతలు హాజరయ్యారు.

## సుప్రీంకోర్టు సంచలన తీర్పు..

తేదీ వరకు స్టే విధించింది. ఇదే సమయంలో అనధికారిక నిర్మాణాలను కూల్చివేయడానికి ఇలాంటి అనుమతులేవీ అవసరం లేదని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఈ తీర్పు ఇచ్చింది. అక్టోబర్ 1వ తేదీ వరకు తమ ఆదేశాలు అమల్లో ఉంటా యని స్పష్టం చేసింది. 'తదుపరి తేదీ వరకు కోర్టు అనుమతి తీసుకోకుండా కూల్చివేతలు చేపట్టకూడదు. అయితే, బహిరంగ వీధులు, ఫుట్‌పాత్‌లు, రైల్వే లైన్‌లు, బహిరంగ ప్రదేశాల్లో అనధికారిక నిర్మాణాలకు ఈ ఆర్డర్ వర్తించదు.' అని కోర్టు స్పష్టం చేసింది. చట్టపరమైన, శిక్షార్హమైన చర్యల్లో నేరారోపణలు ఎదుర్కొంటున్న నిందితుల ఇళ్లను, దుకాణాలను బుల్డోజింగ్ చేయకుండా నిరోధించాలని కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రాలకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ సుప్రీంకోర్టులో రెండు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లపై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది. మునుపటి విచారణలో అత్యున్నత న్యాయస్థానం ఈ బుల్డోజర్ జస్టిస్‌ను తీవ్రంగా తప్పుపట్టింది. దేశ వ్యాప్తంగా కూల్చివేతలపై మార్గదర్శకాలు అవసరం అని పేర్కొంది. కాగా, సుప్రీంకోర్టు తీర్పును సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా తుషార్ మెహతా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కూల్చివేతలు చట్టవిరుద్ధమని.. ఒక సామాజికవర్గాన్నే లక్ష్యంగా చేసుకుని కూల్చివేతలు చేపడుతున్నారనే వాదన పూర్తిగా అవాస్తవం అన్నారు. ఈ వాదనలు కోర్టును తప్పుదోవ పట్టిస్తున్నాయని అన్నారు. ఇప్పటి వరకు కూల్చిన వాటిలో ఏది అసంబద్ధంగా కూల్చివేశారో ఒక ఉదాహరణ ఇవ్వాలని, అసలు కారణాన్ని తాము వెల్లడిస్తామని మెహతా అన్నారు. చట్టవిరుద్ధమైన నిర్మాణాలకు నోటీసులు ఇచ్చిన తరువాతే కూల్చివేతలు జరుగుతున్నాయని సొలిసిటర్ జనరల్ స్పష్టం చేవారు. మరోవైపు పిటిషనర్ల తరపు న్యాయవాదులు సీయూ సింగ్, ఎంఆర్ శంషాద్.. ఎస్‌జీ వాదనలను ఖండించారు. అక్రమ కూల్చివేతలు కొనసాగుతున్నాయని, సమస్య తీవ్రంగా ఉందని కోర్టుకు తెలియజేశారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను అక్టోబర్ 1వ తేదీకి వాయిదా వేసింది.

## నియంత పాలనలో మగ్గిన తెలంగాణ

తెలంగాణ అస్థిత్వం అంటే.. కుటుంబ పాలన కాదన్న రేవంత్ రెడ్డి, తెలంగాణలో పాలన బాధ్యతాయుతంగా ఉండాలన్నారు. కాలు కదపకుండా ఇంట్లో సేదదీరడానికి తాను ఫాంహౌస్ సీఎంను కాదు.. పనిచేసే ముఖ్యమంత్రిని అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఐక్యత, సమైక్యతను దెబ్బతీసేందుకు కొంతమంది ప్రయత్నం చేస్తున్నారని విరుచుకుపడ్డారు. లోతైన ఆలోచన చేసి సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా జరపాలని నిర్వహించామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందులో రాజకీయం లేదని, ఇందులో రాజకీయ ప్రయోజన కోణంలో సెప్టెంబర్ 17ను చూడటం అవివేకమవుతుందని తెలిపారు. ఇక తన ఢిల్లీ పర్యటనపై విమర్శలు చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. తన స్వార్థం కోసమో, వ్యక్తిగత పనుల కోసమో ఢిల్లీ వెళ్లడం లేదని తెలిపారు. తెలంగాణ హక్కుల సాధన కోసం ఎన్నిసార్లయినా ఢిల్లీ వెళ్తానని రేవంత్ ప్రకటించారు. ఢిల్లీ భారతదేశంలోనే ఉందని, మరో దేశంలో లేదన్నారు. కేంద్రం నుంచి రావలసిన ప్రతి పైసా తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తూనే ఉంటానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించిన ప్రజాపాలనదిన వేడుకల్లో సీఎం రేవంత్ పాల్గొన్నారు. అక్షరవీరులు ఒకవైపు, సాయుధ యోధులు మరో వైపు సాగించిన పోరాటంలో 76 ఏళ్ల క్రితం హైదరాబాద్ రాజ్యం స్వేచ్ఛ పొందిందని సీఎం రేవంత్ గుర్తు చేసుకున్నారు. ఒక ప్రాంతానికో.. ఒక కులానికో, ఒక మతానికో వ్యతిరేకంగా జరిగిన పోరాటం కాదన్న సీఎం.. సెప్టెంబర్ 17ను కొంతమంది వివాదాస్పదం చేస్తున్నారన్నారు. లేక్‌సిటీగా ఉన్న హైదరాబాద్ ఫ్లడ్ సిటీగా దిగజారడానికి గత పాలకుల నిర్లక్ష్యమే కారణమని సీఎం రేవంత్ ఆరోపించారు. కేరళలాంటి దుస్థితి హైదరాబాద్‌కు రాకుండా చూసేందుకు హైడ్రా ఏర్పాటు చేశామని ప్రకటించారు. హైడ్రా ఒక పవిత్ర కార్యమని, ఇందులో ఎటువంటి స్వార్థమూ లేదని స్పష్టం చేశారు. హైదరాబాద్ భవిష్యత్‌కు హైడ్రా గ్యారెంటీ ఇస్తుందని, ఇది తన భరోసా అని సీఎం రేవంత్ వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో 'ప్రజాపాలన' దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహిస్తున్నారు. తొలుత సీఎం రేవంత్ రెడ్డి గన్ పార్క్ వద్ద అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం పబ్లిక్ గార్డెన్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఆ తర్వాత 'ఓ నిజాము పిశాచమా... కానరాడు నిన్నుబోలిన రాజు మాకెన్నడేని..' అన్న దాశరథీ కవితతో తన ప్రసంగం ప్రారంభించారు. తెలంగాణ అంటేనే త్యాగం, బలిదానం అని.. రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు పోరాడారని అన్నారు. '4 కోట్ల తెలంగాణ ప్రజలకు ప్రజాపాలన దినోత్సవం శుభాకాంక్షలు. నిజాం నిరంకుశ రాజును, ఆనాటి రాచరిక వ్యవస్థను మట్టి కరిపించి తెలంగాణ బానిస సంకెళ్లు తెంచిన చారిత్రాత్మక ఘట్టం 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ గడ్డపై ఆవిష్కృతమైంది. ఇది ప్రాంతానికో, ఒక కులానికో, ఒక మతానికో వ్యతిరేకంగా జరిగిన పోరాటం కాదు. ఒక జాతి తన స్వేచ్ఛ కోసం, ఆత్మగౌరవం కోసం రాచరిక పోకడపై చేసిన తిరుగుబాటు. నాటి సాయుధ పోరాటంలో ఎందరో ప్రాణ త్యాగాలు చేశారు. ఆనాటి పోరాటంలో ప్రాణాలు వదిలిన అమరవీరులకు ఈ సందర్భంగా ఘన నివాళి.' అని సీఎం పేర్కొన్నారు.

## బాలాపూర్ లడ్డూ మరో రికార్డు

పాల్గొన్న దయానందరెడ్డి కూడా ఈసారి 27 లక్షలు చెల్లించి వేలంలో పాల్గొన్నారు. పోటీలో ఉన్నది తక్కువ మంది అయినప్పటికీ పోటీ మాత్రం ఏమాత్రం తగ్గలేదు. పోటీలో ఉన్న కొద్దిమంది లడ్డూ కోసం హోరాహోరీగా తలపడ్డారు. చివరకు 30 లక్షల ఒక వెయ్యి రూపాయలకు కొలను శంకర్‌రెడ్డి లడ్డూను సొంతం చేసుకున్నారు. గతేడాది ఈ లడ్డూను 27 లక్షల రూపాయలకు ఈయన దక్కించుకున్నారు. ఇసారి కూడా 27 లక్షలు డిపాజిట్ చేసి వేలంలో పోటీ పడి మరీ భారీ ధర చెల్లించి లడ్డూను ఇంటికి తీసుకెళ్లారు. గతేడాది లడ్డూ దక్కించుకున్న తర్వాత బాగా కలిసి వచ్చిందని అందుకే ఈసారి పోటీ పడి మరీ సొంత చేసుకున్నట్టు చెప్పుకొచ్చారు. బాలాపూర్ గణెళిశ్ లడ్డూ వేలంపాటలో ఈసారి రికార్డు స్థాయి ధర పలికింది. 30లక్షల 1000 రూపాయలకు కొలను శంకర్‌రెడ్డి దక్కించు కున్నారు. గత ఏడాది లడ్డూ రూ.27 లక్షలు పలికింది. స్థానికేతరుడైన దాసరి దయానంద్‌రెడ్డి లడ్డూను దక్కించుకున్నారు. వేలంపాట అనంతరం ఉదయం 11 గంటలకు బాలాపూర్ గణెళిశుడి శోభాయాత్ర ప్రారంభం అయ్యింది. లడ్డూను దక్కించుకున్న అనంతరం కొలను శంకర్‌రెడ్డి మాట్లాడారు. బాలాపూర్ లడ్డూ మా కుటుంబానికి దక్కడం ఇది తొమ్మిదో సారి. ఈ లడ్డూను ప్రధాని మోదీకి అంకితం చేస్తున్నానని పేర్కొన్నారు. 1994 నుంచి బాలాపూర్‌లో లడ్డూ వేలం పాట కొనసాగుతోంది. మొదట రూ.450తో ప్రారంభం కాగా.. 2016లో రూ.14.65 లక్షలు, 2017లో రూ.15.60లక్షలు, 2018లో రూ.16.60 లక్షలు, 2019లో 17.60 లక్షలు, 2021లో రూ.18.90 లక్షలు, 2022లో రూ.24.60 లక్షలు పలికింది. 2020లో కరోనా కారణంగా వేలం పాట రద్దు చేశారు. బాలాపూర్ ముఖ్య కూడలిలోని బొడ్రాయి వద్ద వేలం పాట నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

## అభివృద్ధిలో తెలంగాణ ముందుకెళ్లాలని ఆకాంక్షిస్తూ..

పటేల్ పోలీస్ చర్య చేపట్టడంతో నిజాం పాలన నుంచి తెలంగాణ విముక్తమైందని తెలిపారు. సెప్టెంబర్ 17న స్వేచ్ఛ పొంది స్వతంత్ర భారతంలో భాగమైందన్నారు. నేడు తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా తెలంగాణ పౌరులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. నిజాం ఫ్యూడల్ పాలనకు వ్యతిరేకంగా సాగించిన పోరాటం తాలూకు స్ఫూర్తి ఇప్పటికీ ప్రజల్లో ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలని ఆకాంక్షిస్తున్నాను అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెల్లడించారు.

## మోడీ రాకతో రాజకీయ స్థిరత్వం

పేర్కొన్నారు. ఇది దేశంలో రాజకీయ స్థిరత్వాన్ని తీసుకువచ్చిందని, పాలసీలను సమర్థవంతంగా అమలు చేశామన్నారు. ప్రధాని మోదీ తీసుకువచ్చిన కొత్త విద్యా విధానంలో.. ప్రాచీన, ఆధునిక విద్యా వ్యవస్థలు ఉన్నట్లు తెలిపారు. ఆ విద్యా వ్యవస్థ ప్రాంతీయ భాషలను గౌరవిస్తుందని హోంమంత్రి తెలిపారు. వంద రోజుల పాలన సమయంలో.. సుమారు మూడు లక్షల కోట్ల ప్రాజెక్టులను ప్రకటించినట్లు ఆయన వెల్లడించారు. గత పదేళ్లలో ఇండ్లు, టాయిలెట్లు, గ్యాస్ కనెక్షన్లు, త్రాగునీరు, విద్యుత్తు, ఉచిత ఆహార ధాన్యాలు, ఆరోగ్యం అందించినట్లు చెప్పారు. వచ్చే ఎన్నికల వరకు దేశంలో ఇండ్లు లేని వారు ఉండకూడదన్న లక్ష్యంతో పనిచేయనున్నట్లు అమిత్ షా తెలిపారు. ఇకపోతే దేశంలో వరుసగా జరుగుతున్న రైలు ప్రమాదాల వెనక ఏదైనా కుతంత్రాలు దాగి ఉంటే వెలికి తీస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పేర్కొన్నారు. కుట్రలు ఎక్కువ రోజులు దాగి ఉండవని వ్యాఖ్యానించారు. 1.10 లక్షల కిలోమీటర్ల రైల్వే నెట్‌వర్క్ పరిరక్షణకు ప్రభుత్వం అతి త్వరలోనే కీలక చర్యలు తీసుకొంటుందని వెల్లడించారు. ప్రభుత్వ పనితీరును ఆయన వివరిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. రైల్వే భద్రతపై ఆ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో ఈ అంశంపై తాను చర్చించానని అమిత్‌షా పేర్కొన్నారు. 'రైల్వే ప్రమాదాల విషయానికి వస్తే వాటి మూలకారణాలపై దర్యాప్తు చేస్తాం. కారణం ఏదైనా.. ప్రభుత్వం వీటిపై దృష్టి పెడుతుంది. ఇది కుట్ర అయితే.. ఎక్కువ కాలం కొనసాగదు. ఏమైనా లోపాలు ఉంటే వాటిని సరిచేస్తాం. ఇటీవల ఘటనలను దృష్టిలో పెట్టుకొని బలమైన ప్రణాళికను సిద్ధం చేసుకొంటున్నాం.

## ఢిల్లీ సీఎంగా అతిషి.. స్పందించిన స్వాతి

అతిషి తల్లిదండ్రులు వ్యవహరించిన తీరును ఈ సందర్భంగా ఎంపీ స్వాతి మలివాల్ ఎండగట్టారు. ఉగ్రవాది అఫ్జల్ గురుకి ఉరిశిక్ష నుంచి తప్పించేందుకు అతిషి తల్లిదండ్రులు చాలా కాలం పోరాడారని గుర్తు చేసింది. చివరకు అఫ్జల్ గురుకు క్షమాభిక్ష ప్రకటించాలంటూ అతిషి తల్లిదండ్రులు భారత రాష్ట్రపతికి లేఖ సైతం రాశారని తెలిపారు. రాజకీయ కుట్రలో భాగంగానే అఫ్జల్ గురికి ఈ శిక్ష పడిందంటూ ఆ లేఖలో వారు ప్రస్తావించిన విషయాన్నిఈ సందర్భంగా ఎంపీ స్వాతి మలివాల్ వివరించారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అభ్యర్థి నియమించే విషయంలో దేశ భద్రతను పరిగణలోకి తీసుకోవాలని ఆమె అభిప్రాయపడ్డారు. ఏదీ ఏమైనా ఢిల్లీని ఆ దేవుడే రక్షించాలని ఎంపీ స్వాతి మలివాల్ పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా స్వాతి మలివాల్ స్పందించారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారం కోసం తీహార్ జైలు నుంచి ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ విడుదలయ్యారు. ఈ సందర్భంగా అరవింద్ కేజ్రీవాల్ నివాసంలో ఆయన సహాయకుడు బిభవ్ కుమార్.. స్వాతి మలివాల్‌పై దాడి చేశాడు. ఈ నేపథ్యంలో ఆమె పోలీసులను ఆశ్రయించింది. పోలీసులు కేసు నమోదు చేసి బిభవ్ కుమార్‌ను అరెస్ట్ చేశారు. అతడు సైతం తీహార్ జైలుకు వెళ్లారు. బిభవ్ కుమార్ సైతం ఇటీవలే బెయిల్‌పై విడుదలైన సంగతి తెలిసిందే.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

## - బిజెపి అధికారంలోకి వస్తే విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహిస్తాం
## -పెద్దమందడి మండల అధ్యక్షుడు తిరుపతయ్య




**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** పెద్దమందడి మండలంలోని బిజెపి కార్యాలయం ముందు మండల అధ్యక్షుడు తిరుపతియ్య ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని జాతీయ జెండా ఎగరవేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం బిజెపి మండల అధ్యక్షుడు తిరుపతయ్య మాట్లాడుతూ... సర్దార్ వల్లభాయ్ పటేల్ రజాకార్ల నుండి తెలంగాణను విముక్తి చేసి దేశంలో తెలంగాణను విలీనం చేసిన సెప్టెంబర్ 17 విమోచన దినంగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని విస్మరించిందని విమర్శించారు. తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రాగానే సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బాసెట్టి శ్రీనివాసులు మాట్లాడుతూ... తెలంగాణ విమోచన దినోత్సవాన్ని బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు అధికారికంగా నిర్వహిస్తాయని మాటలకే పరిమితం చేశాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తిరుపతయ్య, మండల ఇన్చార్జి బాశెట్టి శ్రీనివాసులు, శివారెడ్డి, ముప్పురి చెన్నయ్య, రాములు, రవి, రామ్ నరేష్, విటల్ రెడ్డి, బాబన్న, రాజేష్, బాలరాజు, ఆంజనేయులు, అశోక్, కరుణాకర్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోనే రికార్డు ధర పలికిన జగత్ పల్లి వినాయకుని లడ్డు



**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** గణేష్ ఉత్సవాలను పురస్కరించుకొని వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం జగత్ పల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామ వినాయకుడి లడ్డు వనపర్తి జిల్లాలోనే రికార్డు ధర పలికింది. విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్రామ వినాయకుడి లడ్డు వేలంలో భవాని యూత్ సభ్యులు,గ్రామానికి చెందిన విఘ్నేశ్వర యూత్, మరియు కృష్ణాష్టమి ఉత్సవ సభ్యులు పోటా పోటీగా వేలంలో పాల్గొనగా చివరగా భవాని యూత్ సభ్యులు ముంత మల్లేష్, చెవ్వ సురేష్,శశిధర్ రెడ్డి, ప్రకాష్, శివ, రాజు, బాలరాజు,రూ. 2 లక్షల 70 వేలకు లడ్డూను దక్కించుకున్నారు.వనపర్తి జిల్లాలోనే ఈ ఏడాది వినాయకుని లడ్డు రికార్డు ధర ఇదేనని విఘ్నేశ్వర యూత్ సభ్యులు రాజు, వెంకటేష్, నరేష్ ,శివ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమందడిలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

## - రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ తల్లిని అవమానించారు
## - పెద్దమందడి బీఆర్ఎస్ నాయకులు



**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు సచివాలయంలో రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటును వ్యతిరేకిస్తూ... తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేయాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలోనే మంగళవారం పెద్దమందడి మండల కేంద్రంలో టీఆర్ఎస్ నాయకులు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని మాట తప్పి , ప్రజా పాలన దినోత్సవాన్ని నిర్వహించడం దురదృష్టకరమని అన్నారు. సచివాలయంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ తల్లిని, తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడ్డారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగించి అదే స్థానంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వేణు యాదవ్, పెద్దమందడి గ్రామ అధ్యక్షుడు సేనాపతి, వెల్టూర్ బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మల్లక్ సురేష్, కురుమూర్తి, వంకాని ఆంజనేయులు, జంగం నరేష్, నరసింహ, ఆంజనేయులు, ఎల్ఐసి రాములు, నాగభూషణం, సింగిరెడ్డి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

## -బిజెపి అధికారంలోకి వస్తే విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహిస్తాం
## -పెద్దమందడి మండల అధ్యక్షుడు తిరుపతయ్య



**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** పెద్దమందడి మండలం లోని బిజెపి కార్యాలయం ముందు మండల అధ్యక్షుడు తిరుపతియ్య ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని జాతీయ జెండా ఎగరవేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం బిజెపి మండల అధ్యక్షుడు తిరుపతయ్య మాట్లాడుతూ... సర్దార్ వల్లభాయ్ పటేల్ రజాకార్ల నుండి తెలంగాణను విముక్తి చేసి దేశంలో తెలంగాణను విలీనం చేసిన సెప్టెంబర్ 17 విమోచన దినంగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని విస్మరించిందని విమర్శించారు. తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రాగానే సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బాసెట్టి శ్రీనివాసులు మాట్లాడుతూ... తెలంగాణ విమోచన దినోత్సవాన్ని బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు అధికారికంగా నిర్వహిస్తాయని మాటలకే పరిమితం చేశాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తిరుపతయ్య, మండల ఇన్చార్జి బాశెట్టి శ్రీనివాసులు, శివారెడ్డి, ముప్పురి చెన్నయ్య, రాములు, రవి, రామ్ నరేష్, విటల్ రెడ్డి, బాబన్న, రాజేష్, బాలరాజు, ఆంజనేయులు, అశోక్, కరుణాకర్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# పురుగు మందుల షాపు తనిఖీ మరియు నమూనాల సేకరణ



**తెలంగాణ ముచ్చట్లు (నూగురు)** వెంకటాపురం ములుగు జిల్లా మండల కేంద్రం లోని షిర్డీ సాయి, అయ్యప్ప ట్రేడర్స్ పెస్టిసైడ్ షాప్ ను మండల వ్యవసాయ అధికారి ముంజ మహేష్ తనిఖీ చేశారు తనిఖీ లో భాగముగా నాణ్యత ప్రమణాల నిర్ధరన కొరకు మూడు పురుగు మందుల నమూనా సేకరించి పరీక్ష కేంద్రానికి పంపించారు, అంతే కాకుండా పురుగు మందుల స్టాక్ రిజిస్టర్ మరియు బిల్లు బుక్‌లనుధృవీకరించారు, మరియు రైతులు పురుగు మందుల బిల్లు తప్పక అడిగి తెలుసుకొని దాచుకోవాలని తెలిపారు.



# మంత్రి సీతక్క చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్న తాసిల్దార్

**తెలంగాణ ముచ్చట్లు (నూగురు)** వెంకటాపురం ములుగు జిల్లా మండలంలో కురిసినటువంటి భారీ వర్షాలు కారణంగా వరదలను నివారించిన తాసిల్దార్ లక్ష్మీ రాజయ్యకు విధి నిర్వహణలో సేవలను గుర్తించి ప్రభుత్వం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఉత్తమ తహసిల్దారుగా ప్రశంస పత్రాన్ని ప్రధానం చేయటం జరిగింది.

# పెద్దమందడి బిసి వసతి గృహాన్ని సందర్శించిన బిజెపి నాయకులు

## - శిథిలావస్థలో ఉన్న వసతి గృహానికి మరమ్మత్తులు చేపట్టాలి
## -బిజెపి మండల అధ్యక్షుడు తిరుపతయ్య



**వనపర్తి జిల్లా ప్రతిని తెలంగాణ ముచ్చట్లు:** పెద్దమందడి మండలంలోని బిసి బాలుర వసతి గృహాన్ని సోమవారం బిజెపి మండల అధ్యక్షుడు తిరుపతయ్య ఆధ్వర్యంలో బిజెపి నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కావలి తిరుపతయ్య మాట్లాడుతూ.. విద్యార్థులకు వసతి గృహంలో సరైన సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వసతి గృహం శిథిలావస్థకు చేరడంతో వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వసతి గృహం చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడం వలన విషపూరిత పాములు రావడం వలన విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతున్నారని, వెంటనే విద్యార్థులకు వసతి గృహంలో సరైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ముప్పూరి చెన్నయ్య, ప్రధాన కార్యదర్శి చిన్నగుంట రాములు, కోశాధికారి కమ్మరి సురేందర్, సోషల్ మీడియా కన్వీనర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వజ్ఞలో తెలంగాణ విమోచన దినోత్సవం



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** స్థానిక వీడియోస్ కాలనీలో గల సర్వజ్ఞ పాఠశాలలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఎగరవేసి, పాఠశాల డైరెక్టర్ మాట్లాడుతూ భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం వచ్చినప్పటికీ... హైదరాబాద్ సంస్థానం మాత్రం మరో 13 నెలల పాటు నిజాం నిరంకుశత్వ పాలనలో మగ్గింది. చివరికి 1948 సెప్టెంబర్ 17న భారత్ ప్రభుత్వ 'ఆపరేషన్ పోలో' సైనిక చర్య ద్వారా హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైంది. బ్రిటిష్ పాలకుల నుంచి భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం వచ్చినా, నిజాం పాలనలో నీ హైదరాబాద్ స్టేట్ ప్రజలకు మాత్రం స్వేచ్ఛ వాయువులు పీల్చుకునేందుకు మరో ఏడాది సమయం పట్టింది. ఈ మహా తర ఘట్టం పూర్తవడం వెనుక కేంద్ర ప్రభుత్వం సైనిక చర్య సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి ఉన్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో మన ప్రభుత్వం తెలంగాణ విలీన దినోత్సవం నిర్వహించింది. ఇక నుంచి తెలంగాణ విమోచన దినోత్సవమా? విలీన దినోత్సవంమా? అనే చర్చ మొదలైంది. ఇదిలా ఉండగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం సెప్టెంబర్ 17ను తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం గా జరపాలని నిర్ణయిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది అని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపల్స్ మరియు పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత -పర్యావరణం భద్రం మనందరి బాధ్యత

## - పలాస ఎంపీడీవో రమేష్ నాయుడు



కాశీబుగ్గ తెలంగాణ ముచ్చట్లు : ఈ రోజు పలాస మండలం రెంటి కోట గ్రామ పంచాయతీ పరిధిలో స్వచ్ఛత ఈ సేవా2024 కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17నుండి అక్టోబర్ రెండో తేదీ వరకు గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ వలన కలిగే నష్టాలు, ఆరోగ్యం మనందరి బాధ్యత, పర్యావరణం కాపాడుట, మొక్కలు నాటుట సచివాలయ పరిధిలో అందరూ పాలుపంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈవోపీ ఆర్డి మెట్ట. వైకుంఠ రావు, సర్పంచ్ శాసనపురి తిరుమలరావు, గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెల. గోపాల్, మాజీ ఎంపీటీసీ ఒరియా మోహన్ రావు, సెక్రెటరీ సద్గుణ రావు, పూర్ణ, సచివాలయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, గ్రీన్ అంబాసి డర్స్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భారత ప్రధాని నరేంద్ర మోడీ 74వ జన్మదినోత్సవం సందర్భంగా క్యాంపు కార్యాలయంలో రక్తదాన శిబిరం ప్రారంభించిన అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీ.ఎం రమేష్

అనకాపల్లి తెలంగాణ ముచ్చట్లు : భారత ప్రధాని నరేంద్ర మోడీకి పుట్టిన రోజును పురస్కరించుకొని అనకాపల్లి ఎంపీ క్యాంపు కార్యాలయంలో బీజేవైఎం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరమును అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీ.ఎం రమేష్ ప్రారంభించారు. ఈ యొక్క కార్యక్రమంలో అధిక సంఖ్యలో యువకులు పాల్గొని రక్తదానం చేసినవారికి సీఎం రమేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో సీ.ఎం రమేష్ మాట్లాడుతూ ముందుగా ప్రపంచ నాయకుడు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జీ కి అనకాపల్లి జిల్లా ప్రజల తరపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మోడీ ప్రబలమైన నాయకత్వం కోట్లాది మందిని స్ఫూర్తి పరుస్తూ, భారత్‌ను కొత్త శిఖరాలకు తీసుకెళ్తోంది అన్నారు. భారతదేశం ప్రపంచ శాంతి, శ్రేయస్సు మరియు శక్తికి కేంద్రంగా ఉంది అని శాంతియుత మరియు సమానమైన ప్రపంచాన్ని నిర్మించడంలో ప్రముఖ పాత్ర పోషించడం ద్వారా, భారతదేశం మరోసారి ప్రపంచ నాయకుడి స్థానాన్ని ఆక్రమించడానికి మేము అందరం సైనికులు వలె మార్గం సుగమం చేస్తాము అని తెలిపారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలకు



శ్రీకారం చుట్టామని బిజెపి నాయకులు ఆధ్వర్యంలో జరుగు మెడికల్ క్యాంపులు మరియు పేదవారికి నిత్యవసర వస్తువులు మరియు ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు పండ్లు అందజేయడం అదేవిధంగా విద్యార్థులకు పుస్తకాలు పంపిణి వంటి కార్యక్రమలలో బీజేపీ జిల్లా, మండల కార్యకర్తలు అందరు పాల్గొంటారు అని తెలియజేసారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర మోహన్, టీడీపీ నాయకులు దాడి రత్నాకర్, బీజేపీ జిల్లా అధ్యక్షులు ద్వారపూరెడ్డి పరమేశ్వర రావు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గేదెల స్వరూప్, ఈర్లే శ్రీరామ్ మూర్తి బీజేపీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రంగయ్య నాయుడు మృతికి ఎమ్మెల్యే సంతాపం

పలమనేరు,తెలంగాణ ముచ్చట్లు : చిత్తూరుజిల్లా పలమనేరు మాజీ వైస్ ఎంపీపీ రంగయ్య నాయుడు మృతి పట్ల పలమనేర్ శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి తన సంతాపాన్ని తెలియజేశారు. పలమనేరు మండలం మొరం పంచాయతీ రామాపురం గ్రామానికి చెందిన రంగయ్య నాయుడు అనారోగ్యం కారణంగా ఆసుప్రతిలో చికిత్స పొందుతూ మంగళవారం చెందారు. పలమనేరు మండల రాజకీయాల్లో క్రియశీలకంగా వ్యవహరించిన రంగయ్య మృతి బాధాకరమని ఎమ్మెల్యే దిగ్భ్రాంతి వ్యక్తపరిచారు. అలాగే అతని మృతి పట్ల పలువురు బంధువులు స్నేహితులు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.



# నులి పురుగుల నిర్మూలనతో పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యాలు సాధ్యం

## - డాక్టర్ దిలీప్ కుమార్




రామభద్రపురంతెలంగాణ ముచ్చట్లు : నులిపురుగుల నివారణతోనే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని స్థానిక పిహెచ్సీ వైద్యాధికారి దిలీప్ కుమార్ తెలిపారు. మండల కేంద్రంలో ఉన్న జెడ్పీ హైస్కూల్‌లో సిబ్బందితో కలిసి విద్యార్థులకు నులిపురుగుల నివారణ కోసం అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. అలాగే నాయుడు వలస స్కూల్లో సర్పంచ్ నడిమింటి లక్ష్మీ ఆధ్వర్యంలో మాత్రలు పంపిణీ చేశారు. ఆరోగ్యవంతమైన పిల్లల కోసంనులిపురుగులను నిర్మూలించవలసిన ఆవశ్యకత ఉందని జాతీయ నులిపురుగుల నిర్ములన కార్యక్రమంలో భాగంగా చేస్తున్న ఈకార్యక్రమాన్ని అందరూ వినియోగించుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె సి రాజు తెలిపారు. అనంతరం వైద్య ఆరోగ్య సిబ్బందితో గ్రామంలో నులిపురుగుల నిర్ములన ఆవశ్యకతను తెలియచేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్పిహెచ్ యోగిత మాట్లాడుతూ నులిపురుగుల బారిన పడకుండా తగు జాగర్తలు తీసుకోవాలని వ్యక్తి గత పరిశుభ్రతతో పాటు ఎప్పటి కప్పుడు చేతులను శుభ్రపరుచుకోవాలని సూచించారు. అందుకు సంబంధించిన వీడియోలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొప్పేరవి తాన్నకృష్ణ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛతా హి సేవా




బాడంగి తెలంగాణ ముచ్చట్లు : బాడంగి మండలం లక్ష్మీపురం గ్రామ పంచాయతీలో సర్పంచ్ పాలవలస పార్వతి ఎంపీటీసీ పాలవలస గౌరు ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం పంచాయతీ సెక్రటరీ యోగేష్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ టీడీపీ ఎస్టి సేల్ జనరల్ సెక్రటరీ పాలవలస గౌరు మాట్లాడుతూ అక్టోబర్ 2 గాంధీ జయంతిని పురష్కరించుకొని సెప్టెంబర్ 17వ తేదీ నుంచి అక్టోబర్ ఒకటో తేదీ వరకు జరిగే ఈ యొక్క కార్యక్రమంలో ప్రతిరోజు పచ్చదనం పరిశుభ్రత, డ్రింకింగ్ వాటర్ క్లోరానేషన్ మొక్కలు నాటడం శానిటేషన్ హెల్త్ క్యాంప్ లు ఆరోగ్య పరిశుభ్రత ప్లాస్టిక్ నిషేధం వంటి కార్యక్రమాలను గ్రామాల్లో నిర్వహించే ప్రజలను చైతన్యవంతులను చేసి ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ఈ కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు.

# అదుర్స్ కదా బ్రదర్స్, నాయుడు వేటలో, వేలెత్తి చూపని ఈ వేటు

## - తెలుగుదేశం పార్టీ జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి రాచకొండ లక్ష్మయ్య

తెలంగాణ ముచ్చట్లు : ముగ్గురు ఐపీఎస్‌ల మీద వేటు, అందులో డీజీ, ఐజీ క్యాడర్ స్థాయి దేశంలోనే ప్రప్రథమం. దేశంలోని అన్ని ప్రాంతీయ మీడియాల నుండి జాతీయ స్థాయి మీడిల వరకు కవరేజ్. అదీ తొలి నాయుడు 4.0 వేట రేంజ్. చిన్నా చితకాలతో కాకుండా, ఏకంగా తాడేపల్లిలో జగన్మోహన్ రెడ్డి నమ్మిన ఇంటలిజెన్స్ మీద. ఆయన ఇంటి కార్యాలయం నుండి వేసిన స్కెచ్ మీద. వెతకబోయిన తీగ కాలికి తగిలినట్టు కుక్కల చేత పెట్టించిన అక్రమ కేసులో దొరికి, క్యాట్‌కు వెళ్లినా, సుప్రీంకోర్టు వరకు పొర్లు దండాలు పెట్టినా తప్పించుకోలేని విధంగా వేసిన వేటు ఇది. జగన్మోహన్ రెడ్డి జమానాలో ఎన్నోసార్లు డీజీపిలను రప్పించి కోర్టులు తలంటిపోసేవి.సుప్రీంకోర్టు వరకు దిక్కారణ కేసుల్లో తిట్టించుకోవడం జగన్మోహన్ రెడ్డి కు అలవాటు. క్యాట్ ట్రిబ్యునల్‌కు వెళ్లి గతంలో ఐఆర్ఎస్ క్రిష్ణ కిశోర్, ఐపీఎస్ ఎబి వెంకటేశ్వర రావు విజయం సాధించారు. జగన్మోహన్ రెడ్డి చేసిన కక్ష సాధింపుల మీద కోర్టులు, క్యాట్ ట్రిబ్యునళు తప్పుబట్టేవి. జనంలో జగన్మోహన్ రెడ్డి నవ్వులపాలయ్యేవాడు. ఆఖరికి ఎన్నికల కమీషనర్ నిమ్మగడ్డ విషయంలో కూడా జగన్మోహన్ రెడ్డి చేసింది తప్పని తేలింది. చంద్రబాబు నాయుడు ఎప్పుడూ మాటపడరు. కోర్టుల నుండి జనం వరకు మెచ్చేలా చర్యలు తీసుకొంటారు. ఇవ్వాళ ఈ ఐపీఎస్‌లను సస్పెండ్ చేస్తే, వారి రాష్ట్ర & జాతీయ స్థాయి సంఘాలు కూడా వేలెత్తి చూపడం లేదు. ప్రక్కా ఆధారలతో,ఏకంగా సీఎంఓ ఆఫీసు నుండి ఇంటలిజెన్స్ డిజి, ఐజీ స్థాయిలో.ముంబాయి లింకులు వున్న హై ప్రొఫైల్ కేసులో బిగించాడు. తమ్ముళ్లూ ఇదంతా ఆయన వరద నీటిలో తడుస్తూ ఆడిన ఆట. అసలైన వేట ముందుముందు వుంది. కేసులు అనంగానే కోర్టులకు బెయిల్లకోసం బెదురుతూ పరుగులెడుతున్నారు. కొందరు తెచ్చుకొంటు న్నారు.

# ఉత్తమ పేపర్ ప్రెజెంటర్ గా పామర్తి లీలావతి

## -ముగిసిన పుదుచ్చేరి ప్రపంచ చరిత్ర కాంగ్రెస్ సదస్సు



హైదరాబాద్,తెలంగాణముచ్చట్లు : హైదరాబాద్ లోని డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో జరిగిన పుదుచ్చేరి వరల్డ్ హిస్టరీ కాంగ్రెస్ లో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ స్కాలర్, విజయవాడ పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల చరిత్ర అద్యాపకురాలు పామర్తి లీలావతి నార్కోటిక్ టెర్రరిజమ్ ఇన్ ద గ్లోబల్ కాంటెస్ట్ – హిస్టరికల్ అవుట్ లుక్' పై ఉత్తమ పేపర్ ప్రెజెంటర్ గా ఎంపికయ్యారు. పానెల్ రిసోర్స్ పర్సన్ గా అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటి చరిత్ర విభాగ డీన్ ప్రొఫెసర్ వడ్డాణం శ్రీనివాస్ వ్యవహరించగా అలగప్ప యూనివర్సిటీ రిటైర్డ్ వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ ర్జాజేంద్రన్ ఉత్తమ పేపర్ గా ప్రకటించి సర్టిఫికెట్, ప్రశంసా పత్రాన్ని అందచేశారు. ప్రస్తుత కాలంలో హానికరమైన గంజాయి, మార్ఫిన్, బ్రౌన్ షుగర్ వంటి వి మందులు, పొగపీల్చడం, ఇంజక్షన్ ల రూపంలో టెర్రరిస్ట్ గ్రూపులు ప్రపంచ వ్యాప్తంగా విస్తరించి యువతను నిర్వీర్యం చేస్తున్నాయనే అంశాన్ని లీలావతి సవివరంగా తన పేపర్లో వివరించారని ప్రశంశించారు. అందువలననే ఉత్తమ పేపర్ గా న్యాయనిర్ణేతలు ఎంపికచేశారని అన్నారు. ప్రపంచ హిస్టరీ కాంగ్రెస్ వేదికపై తన పేపర్ కు దక్కిన ప్రశంసలకు లీలావతి కృతజ్ఞతలు తెలియచేశారు. పుదుచ్చేరి వరల్డ్ హిస్టరీ కాంగ్రెస జనరల్ సెక్రటరీ ప్రొఫెసర్. సందీప్ కుమార్ దాసరి, ట్రెజరర్ ప్రొఫెసర్. చలపతి రావ్ అభినందించి ఇటువంటి అనేక అంశాలను నూతన కోణంలో ఆవిష్కరించాలని సూచించారు. చరిత్ర నిరంతర ప్రక్రియ అనే మాటకు ఇటువంటి పేపర్ల వలననే సార్ధకత చేకూరుతుందని శ్రీలంక పెరిడియన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ రోహిత్ దశనాయకే ఆకాంక్షించారు.

# ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు

గుడివాడ, తెలంగాణ ముచ్చట్లు : భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా గుడివాడ పట్టణంలో బిజెపి సీనియర్ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు వలపర్ల వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఏజీకే మున్సిపల్ స్కూల్ వద్ద గల అన్న క్యాంటీన్ లో 500 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బిజెపి కిసాన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ చిగురుపాటి కుమార్ స్వామి రాష్ట్ర మైనార్టీ మోర్చా అధ్యక్షులు షేక్ బాజీ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి మట్టా ప్రసాద్ జిల్లా ఉపాధ్యక్షులు అట్లూరు దిలీప్ జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు పి వీరభద్రరావు, సొంటి అయ్యప్ప జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి మురళి, మండల అధ్యక్షుడు వేము ప్రసాద్ తదితరులు పాల్గొనగా మాజీ మున్సిపల్ చైర్మన్ లంకదాసరి ప్రసాద రావు శ్రీ కృష్ణ యాదవ సంఘం అధ్యక్షులు పుట్టి హరికుమార్ యాదవ్ తదితరులు జన్మదిన కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ పట్టణ యాదవ సంఘం అధ్యక్షులు వీర్ల వెంకటేశ్వరరావు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

**సిద్ధాంతంలో మోడీ 74వ పుట్టినరోజు వేడుకలు**

గుడివాడ రూరల్ మండలంలోని సిద్ధాంతం గ్రామంలో గ్రామ ప్రజల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు మిఠాయిలు పంచుటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గుత్తికొండ శ్రీ రాజబాబు మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలో భారతదేశాన్ని ఉన్నత శిఖరంలో ఉంచాలని మన ప్రధాని నరేంద్ర మోడీ విశేష కృషి చేస్తున్నారన్నారు . ఆయన పుట్టినరోజుని ఈ సిద్ధాంతం గ్రామంలో జరుపటం ఆనందంగా ఉందని అన్నారు. ప్రపంచం మొత్తం ఆర్థిక మాంద్యంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న భారతదేశంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సోదర భావంతో అనేక కులాలు మతాలు ఉన్న అందరూ ఒక తాటిపై ఉండి అభివృద్ధి చెందే విధంగా నరేంద్ర మోడీ ప్రణాళికలు పనిచేస్తున్నాయని అన్నారు. అనేక సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారని కొనియాడారు.మచిలీపట్నం పార్లమెంట్ కన్వీనర్ సూరే లక్ష్మీనారాయణ (గాంధీ) మాట్లాడుతూ త్రిబుల్ తలాకును రద్దుచేసి ముస్లిం ముస్లిం మహిళలకు ఎంతో మేలు చేశారని ఆర్టికల్ 378 చేసి తద్వారా జమ్మూ కాశ్మీర్ కు ప్రత్యేక చట్టాలను రద్దుచేసి జమ్మూ కాశ్మీర్‌కు స్వేచ్ఛవాతావరణం కల్పించాలని ఎన్నో వందల సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్నటువంటి అయోధ్య రామ మందిరం నిర్మించారని తద్వారా దేశ ఐక్యతను ప్రపంచానికి చాటారన్నారు.

బుధవారం 18 -09- 2024

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU TELTEL12273 తెలుగు దిన పత్రిక

# బొర్రాలో ఘనంగా "ప్లాంటేషన్ ఆఫ్ మదర్" కార్యక్రమం




అనంతగిరి తెలంగాణ ముచ్చట్లు :అనంతగిరి మండలంలోని బొర్రా గ్రామసచివాలయంలో ఉపాధిహామీ క్షేత్ర సిబ్బంది ఆధ్వర్యంలో మంగళ వారం మొక్కలను నాటి ఘనంగా "ప్లాంటేష న్ఆఫ్ మదర్ " కార్యక్రమంను నిర్వహించారు. క్షేత్ర సిబ్బంది అప్పలరాజు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరు నేలతల్లి మీద బాధ్యతగా మొక్కలను నాటాలని వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బొర్రా సిహెచ్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బజార్ హత్నూర్లో ఘనంగా విశ్వకర్మ దినోత్సవం




బజార్ హత్నూర్, తెలంగాణ ముచ్చట్లు : బజార్ హత్నూర్ మండలంలోని బ్రహ్మంగారి మందిరం ఆవరణలో మంగళవారం రోజు విశ్వకర్మ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పగలు 1గంట నుంచి పూజలు చేసి దూప, దీప, నైవేద్యంలు సమర్పించారు. పూజలు చేసిన పిదప బాజా భజన్త్రీలతో శోభా యాత్రగా హనుమాన్ మందిరంలకు వెళ్లి చంద్రంపెట్టి, కాషాయ పుజెండాలు ఎగురవేశారు. అనంతరం బ్రహ్మంగారి మందిరంకు వచ్చిన భక్తులకు అన్నదాన ఏర్పాట్లు చేసి అన్న వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణ సంఘం సభ్యులు వి. పండరి, దిగంబర్, రాజన్న, శ్రీనివాస్, రాజేందర్, ప్రవీణ్, పలువురు మహిళా భక్తులు, గిర్నూర్, మోర్కండి బజార్ హత్నూర్ తదితర గ్రామాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# బొర్రా గుహలు జిప్ లైన్ సమస్యను పరిష్కరించనున్న జిల్లా అధికారులు



అనంతగిరితెలంగాణ ముచ్చట్లు : అనంతగిరిబొర్రా పర్యటక కేంద్రంలో బొర్రా గుహల వద్ద ప్రైవేట్ వ్యక్తులు నిర్మించిన జిప్ లైన్ సమస్య పరిష్కారం కోసం అల్లూరి జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శర్మ మంగళవారం పర్యటించి బొర్రా గ్రామ సచివాలయంలో ప్రజాభిప్రాయ సేకరణ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, సర్పంచ్, ఎంపిటిసి, వార్డు మెంబర్లు, పిసా కమిటీ సభ్యులు, ఆదివాసి ప్రజా ప్రతినిధులు, అన్ని గ్రామాల ప్రజలు, జిప్లైయిన్ వ్యవస్థాపకులు పాల్గొన్నారు. అనంతరం డిప్యూటీ కలెక్టర్ మాట్లాడుతూ... గ్రామ పంచాయతీ, పిసా కమిటీ తీర్మానం లేకుండా ఎటువంటి నిర్మాణను చేపట్టిన అది 1/70 చట్టానికి వ్యతిరేకమని అన్నారు. తప్పకుండా నిర్మించిన జిప్ లైన్కు గ్రామసభ తీర్మానం పొంది ఉండాలని సమావేశంలో పేర్కొన్నారు. తదుపరి ప్రజా ప్రతినిధుల నుండి వచ్చిన సమస్యలను అడిగి నివేదికను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఆదివాసి జై భీమ్ వెంకటరావు మాట్లాడుతూ గిరిజనుల పేర్లను వాడుకొని గిరిజనులకు అన్యాయం చేస్తున్నారని జిప్ లైన్ ట్రైయల్ రన్లోని 9 నెలలుగా నిర్వహించిన వాటిలో ఆదాయం రెండు కోట్ల వరకు వచ్చిందని వాటికి సంబంధించిన లెక్కలను తెలియజేయాలన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు సర్పంచ్, ఎంపీటీసీ, మాట్లాడుతూ... గ్రామ పంచాయతీ సొసైటీ ఆధ్వర్యంలో జిప్ లైన్ను నిర్వహించలని అందరూ ఏకీభవించారు. లేకుంటే పూర్తిస్థాయిలో జిప్ లైన్ను కొనసాగించుటకు మేము అంగీకరించబోమని ఎటువంటి గ్రామసభ తీర్మానాన్ని ఇవ్వబొమని స్పష్టంగా తెలిపారు. ఈ సమావేశంలో మండల అధికారులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా గణపతి నిమజ్జనం

వజ్రపుకొత్తూరు తెలంగాణ ముచ్చట్లు : హుకుంపేట జర్నలిస్ట్ కాలమీ రచ్చవీధిలో ఏర్పాటు చేసిన గణపతి బాబా ఉత్సవాలు సోమవారం నిమజ్జనం చేశారు. స్థానిక సాగర సంఘమంలో రెండు పూజలు వెర్బరుగా నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మ నిర్వాహకులు, గ్రామ పురజనులు మహిళలు పాల్గొన్నారు.



# స్వచ్ఛత హి సేవ-2024 కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు ర్యాలీ

పలమనేరు, తెలంగాణ ముచ్చట్లు : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్రంలో వివిధ మున్సిపాలిటీలో చేపడుతున్న స్వచ్ఛత హి సేవా-2024 కార్యక్రమం మంగళవారం మున్సిపల్ ఆయా మున్సిపాలిటీల్లోను కార్పొరేషన్ లోను కమిషనర్స్ ఆధ్వర్యంలో అధికారులు కలిసి ర్యాలీ మన వారం చెత్త చెదారం ఉన్నచోట క్లీన్ అండ్ గ్రీన్ మున్సిపల్ కార్మికుల చేత జరిపించారు. ఈ కార్యక్రమాలు అక్టోబర్ ఒకటో తారీకు వరకు నిర్వహించుటకు ప్రభుత్వం పూనుకుంది. మంచి ఉద్దేశమే అయినా, ప్రభుత్వ సంకల్పం నెరవేర్చుటలో అధికారులు, చిత్తశుద్ధి కనపరచడం లేదని తెలుస్తుందిల. ఈ నేపథ్యంలో చిత్తూరు జిల్లా పలమనేరు మున్సిపాలిటీలో మంగళవారం చేపట్టిన స్వచ్ఛ 2024 కార్యక్రమం విద్యార్థులను మండుటెండలో నడిరోడ్డుపై ర్యాలీ చేయించారు. అలాగే పారిశుధ్య కార్మికులకు అందించాల్సిన వారి చేతులకు తొడుగులు, పాదరక్షలు, మాస్కులు లేకుండా, దుర్గంధ భరితమైన ప్రదేశాలలో ప్రాంతాల్లో పనులు చేయించారు వందలాదిమంది మహిళ పురుష కార్మికులు ఆరోగ్యం పట్ల, మున్సిపల్ అధికారులు, స్పందించడంలేదు. వారి స్వచ్ఛతపై అధికారులకు పట్టలేదు, వారి ఆరోగ్యం పట్ల పట్టించుకోవడం లేదు, వారు ఆనారోగ్యం పాలైతే, వారి కుటుంబాలకు దిక్కెవరు? వారివి ప్రాణాలు కావా అని పలు ప్రశ్నలకు తావిస్తున్నాయి? మున్సిపాలిటీ ఏర్పడి నాటి నుండి పారిశుద్ధ కార్మికులకు మున్సిపాలిటీ అధికారులు కల్పించాలని సౌకర్యాలు దూరం చేశారని, వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపడం లేదు,ఒకవేళ, ఆరోగ్యం పట్ల గానీ మరి శోకరాలు కల్పనపై ప్రశ్నిస్తే, వారిని తొలగించే ప్రయత్నం




చేస్తారని కార్మికులు ఎవరు కానీ అధికారులను ప్రశ్నించే పరిస్థితులు లేరు. వీరికి అనుబంధంగా వ్యవహరిస్తున్న స్థానిక సిపిఐ పార్టీ, నాయకత్వం కూడా, కార్మికుల పట్ల కార్మిక ఆరోగ్యం పట్ల, మున్సిపల్ అధికారుల నుండి సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేయడం లేదు. దీనిపై కార్మికులు అధికారులు చెప్పినట్లు ఊ కొట్టుకొని పోవలసిన పరిస్థితి ఉంది అలానే పనులు చేపట్టి అలానే ఆహార పదార్థాలు తిని పలమనేర్ పట్టణ ప్రజల ఆరోగ్యం బాగుండాలని వారి ఆరోగ్యాన్ని లెక్క చేయని పరిస్థితిలో చాలీచాలని వేతనాలతో పట్టణములో కార్మిక వృత్తిలో కొనసాగుతున్న వందలాది మందిని, కనీసం మున్సిపల్ కమిషనర్, శానిటరీ ఇన్స్పెక్టర్ మరియు సంబంధిత ఉన్నత అధికారులు స్పందించి వారికి కావాల్సిన సౌకర్యాలు కల్పించాలి అలాగే స్వచ్ఛత హి2024 కార్యక్రమం విజయవంతం చేయాలి.

# పుంగనూరు నియోజకవర్గ అభివృద్ధికి అందరూ కలిసి రావాలి

## - రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి




చౌడేపల్లి తెలంగాణ ముచ్చట్లు : పుంగనూరు నియోజకవర్గ అభివృద్ధిలో కలిసి నడుద్దామని తెలుగుదేశం పార్టీ నాయకులను రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి కోరారు మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి ప్రజలు వైకాపా నాయకులు, కార్యకర్తలతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల అప్పుడు మాత్రమే రాజకీయాలు చేయాలి కానీ తర్వాత అభివృద్ధి వైపు అడుగులు వేయాలన్నారు కర్ణాటక సరిహద్దు నుంచి పుంగనూరు చౌడేపల్లి మీదుగా అన్ని మండలాలను కలుపుతూ రొంపిచర్ల క్రాస్ వద్ద జాతీయ రహదారికి రోడ్డును ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రి గడ్కరీ ని కోరినట్లు వివరించారు అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పుంగనూరు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేశామని గుర్తు చేశారు ముఖ్యంగా బోయకొండ గంగమ్మ ఆలయం ఆగిస్తీశ్వరుని కొండ లాంటి ఆలయాల అభివృద్ధికి కృషి చేశామన్నారు వందల ఏలనాటి అగస్తీశ్వర స్వామి కొండకు తారు రెడ్డు వేసిన ఘనత తమకు దక్కిందన్నారు అమరావతి రహదారులతోపాటు పుంగనూరు నియోజకవర్గంలోని రొంపిచర్ల క్రాస్ వరకు వెళ్లే రోడ్డు విషయమై పుంగనూరు తెలుగుదేశం పార్టీ నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలసి రోడ్డును ఏర్పాటు చేసేలా కృషి చేయాలన్నారు వర్షాభావ పరిస్థితుల వల్ల చౌడేపల్లి మండలంలో త్రాగునీటి సమస్య అనేక గ్రామాల్లో నెలకొని ఉన్నాయని వాటర్ గ్రిడ్ పథకం ద్వారా అన్ని గ్రామాలకు మంచినీటి వసతి కల్పించాలని సూచించారు ఇప్పటికే పుంగనూరు నియోజకవర్గంలో వాటర్ గ్రిడ్ ఏర్పాటుకు టెండర్లు పూర్తి అయ్యాయని సర్వే సైతం అయింది అన్నారు. ఇక పనులు చేయడమే తరువాయి అన్నారు. కేంద్ర ప్రభుత్వ వాటా 50 శాతం నిధులు సమకూర్చాలని తగ్గిన 50 శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా తీసుకొచ్చి వాటర్ గ్రిడ్ పనులు పూర్తి చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులకు ఆయన సూచించారు. పుంగనూరు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తే సంతోషిస్తామ న్నారు. అందుకు తాము సైతం సహకరిస్తామన్నారు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తమ కుటుంబ సభ్యులు ఎల్లప్పుడూ ప్రజలు కార్యకర్తలకు అండగా ఉంటామని సమస్యలు పరిష్కార దిశగా అడుగులు వేస్తామని ఈ సందర్భంగా ఆయన అన్నారు అనంతరం ప్రజలు కార్యకర్తల విన్నధులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు పెద్దిరెడ్డి జెడ్పిటిసి దామోదర్ రాజు ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి నరసింహులు యాదవ్ మాజీ ఎంపీపీలు కూరపర్తి అంజిబాబు రెడ్డి ప్రకాష్ రుక్మిణమ్మ చిత్తూరు రాజంపేట పార్లమెంటరీ నియోజక వర్గం యువజన అధ్యక్షుడు మిద్దింటి కిషోర్ బాబు ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ మాజీ అధ్యక్షుడు కళ్యాణ్ భరత్ బోయకొండ మాజీ చైర్మన్ మిద్దింటి శంకర్ నారాయణ మాజీ సభ్యుడు పవన్ రాయల్ వైకాపా సేవాదళ్ జిల్లా నాయకుడు హరీష్ రాయల్ చౌడేపల్లి సర్పంచ్ శ్రీరాం భరత్ వరుణ్ శ్రీనివాసులు రెడ్డి తొండా శ్రీరాములు అల్తాఫ్ భాషా మండలంలోని పలువురు సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు వైకాపా నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో కదలిక కరువైన రెవిన్యూ

## - సర్వే నెంబరు 199లో0 .21 సెంట్లు ప్రభుత్వస్థలం

## - సర్వే నెంబరు 193లో 2.54 ఎకరాలు రోడ్డు పరంబోకు

పలమనేరు,తెలంగాణ ముచ్చట్లు : ప్రభుత్వ ఆసుల పరిరక్షణలో రెవెన్యూ అధికారుల పాత్ర అంతగా లేదు కార్యాలయంలో కుర్చీలకే పరిమితమయ్యారని నేపథ్యంలో చిత్తూరుజిల్లా పలమనేరు రూరల్ మండలం కొలమాసనపల్లి గ్రామం పంచాయతీపరిధిలో ప్రభుత్వ స్థలాలు దురాక్రమణలపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిన నేపథ్యంలో, అధికారులు చిత్తశుద్ధి కనపరచలేకపోతూ, ఆవేదన చెందుతున్నారని తెలుస్తుంది. అక్రమార్కులు అన్యాయం లో ప్రభుత్వ స్థలాలను సబ్జా చేసుకుని నిర్మాణాలు చేపట్టి కోట్లాది విలువగల ప్రభుత్వ స్థలాలు అనాధీనం అవుతుంటే అధికారులు, పట్టించుకోవడం లేదు, నిర్మాణాలు కొనసాగుతుంటే కళ్ళు ఎదుట పట్టించుకోక మరి ప్రోత్సహిస్తున్నారు, వారి నుండి తృణమా పణమో ఆశించి ప్రోత్సహిస్తున్నారని తెలుస్తుంది. కనులు ఎదుటే అక్రమాలు జరుగుతుంటే అధికారులు స్పందించడం లేదు, రూరల్ మండలం కొలమాసనపల్లి రెవిన్యూలో, ప్రధాన రహదారి పక్కన బస్టాండ్ సర్కల్లో రోడ్డు పరంబోకు సర్వే నంబరు 193లో 2. 54 ఎకరాల భూమి, కబ్జా కోరల్లో చిక్కుకుంది. ఆ స్థలాల్లో అక్రమార్కుడు ప్రవేశించి అన్యాయంగా నిర్మాణాలు చేపట్టి, కోట్లాది రూపాయలు విలువ గల ప్రభుత్వ ఆస్తులను స్వాధీన పరుచుకున్నారు. అలాగే సర్వే నెంబరు 199లో 0.21 సెంట్లు ప్రభుత్వ స్థలం, గతంలో కోనేరు స్థలం ఉంది. విరివిగా వృక్షాలు ఉండేది. కబ్జాకు పాల్పడిన, స్థానిక పారిశ్రామిక వేత్త కబ్జాకు వ్యర్థం చేసింది కొంతమంది స్థానికులు కబ్జాను అడ్డుకోన్నారు. దీంతో కలెక్టర్ను ఆశ్రయించి కొట్టేయాలని



చూస్తుంది. మళ్లీ స్థానికంగా ఉన్న కొంతమంది జర్నలిస్టులు అడ్డుకున్నారు. మండల తాహసిల్దార్ కు వినతిపత్రం అందించి కబ్జాను అడ్డుకోవాలని కోరారు. ఇంత జరుగుతున్న సంబంధిత రెవెన్యూ అధికారులు, పట్టించుకోవడం లేదు. రోడ్డు పరంబోకు స్థలాన్న దురాక్రమించుకున్న ఆక్రమణదారులు, అధికారులకు. సవాలు చెప్తున్నారు, రోడ్డును సైతం మట్టితో కప్పేశారు. బస్సుల షెల్లర్ ఆ స్థలాన్ని కొట్టేశారు, అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు పంచాయతీచే కేటాయించబడిన స్థలాన్ని సైతం దోచుకున్నారు. ఇంత జరుగుతున్నా నేను అధికారులు ఆర్ఎంబి అధికారులకు ఏ మాత్రం దృష్టిసారించక పోవడం సిగ్గుచేటు అన్నారు. అయితే ఇదే రహదారి గుండా కలెక్టర్ సబ్ కలెక్టర్ ఎంపీ ఎమ్మెల్యే ఒకటి ప్రజాప్రతినిధులు అధికారులు రాకపోకలు జరుగుతూనే ఉన్నాయి మీడియాలో వార్తలు వెల్లడి అవుతున్నాయి.

# బాధితుల తీరనిసమస్యల పరిష్కారమే పలమనేర్ ప్రెస్ క్లబ్ ధ్యేయం -పలమనేరు ప్రెస్ క్లబ్




పలమనేరు,తెలంగాణ ముచ్చట్లు : బాధితులు తెరని సమస్యలతో బాధపడుతన్న ఉన్న వారి కోసం వారికి అండగా నిలచి నెరవేర్చడమే పలమనేర్ ప్రెస్ క్లబ్ బాధ్యత అంటూ సభ్యులు నిర్ణయం తీసుకున్నారు. మంగళవారం పలమనేరు మున్సిపాలిటీ, జాతీయ రహదారి పక్కనే ఉన్న, ఎంపీడీవో ఆఫీస్ ఎదురుగా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆ సంఘ అధ్యక్షులు టి.మునిరత్నం సమక్షమున సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పలమనేరు ప్రెస్ క్లబ్ సభ్యులు కలిసి మనసి సమిష్టిగా కృషి చేసి ప్రెస్ క్లబ్ కు మంచి పేరు తేవాలని సూచించారు. సమస్యలు ఏవైనా, బాధితుల తరఫున గట్టిగా పరిష్కారానికి కృషి చేయాలని, సభ్యులను కోరారు. పలమనేరుప్రెస్ క్లబ్ పేర్లు ఉపయోగించుకొని, ఎవరైనా సరే ఇలాంటి అతిక్రమమునకు పాల్పడినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అలాగే కార్యదర్శి శివకుమార్ మాట్లాడుతూ... పలమనేర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగే ప్రతి ఒక్క కార్యక్రమం అధికారులకు ప్రజాప్రతినిధులకు ప్రభుత్వానికి వారిదిగా నిలబడుతూ ప్రతి సమస్య పై సమిష్టిగా కృషి చేసేందుకు సిద్ధంగా ఉండాలని సభ్యులను కోరారు. సెక్షన్ 19 (1 )ఏ అమలు చేతిలో జర్నలిస్టులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని తెలిపారు. పలమనేర్ ప్రెస్ క్లబ్ అంటే ఒక విలువతో కూడిన జర్నలిస్టులు సంఘం అని, పేరు తెచ్చుకోవాలని కూడా ఆయన కోరారు. అలాగే పలమనేర్ ప్రెస్ క్లబ్ సభ్యత్వం తోకోడిన సభ్యులను పెంచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, తీరనితో బాధలతో అల్లాడుతున్న బాధితులను, గుర్తించి, ప్రెస్ క్లబ్ కు నడిపించి, వారి నుండి సమాచారం సేకరించి, సమస్యను పరిష్కరించే దిశగా, ప్రతి ఒక్క జర్నలిస్టు కృషి చేయాలని కోరారు. ప్రెస్ క్లబ్ పై ఎలాంటివి ఆరోపణలకు విమర్శలకు తావు లేకుండా క్రమశిక్షణతో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని సూచించారు. అధ్యక్షుని ఆదేశాలే తుది నిర్ణయిమని అన్నారు. ప్రతి ఒక్కరూ పలమనేర్ ప్రెస్ క్లబ్ నిబంధనలకు లోబడి నడుచుకొని సమిష్టింగా వ్యవహరించాలని చిత్తశుద్ధి కొరవడి అవినీతి ఆరోపణలు అక్రమాలు అన్యాయాలపై నిజాలు నిర్భయంగా రాసి సమస్యలు చక్కదిద్దాలని కూడా సూచించారు. అపోహకు తావు లేకుండా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా కొంతమంది మీడియా మిత్రులను క్లబ్ లోకీ నూతనంగా చేర్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితోపాటు, సభ్యులు రామాంజనేయులు మోహన్, గజేంద్రభూపతి, రాయుడు, షాహినా, నౌషద్, పలువురు పాల్గొన్నారు.

# ప్రకాశం బ్యారేజ్ వద్ద బోట్ల తొలగింపులో పురోగతి



అమరావతి తెలంగాణ ముచ్చట్లు : విజయవాడలో భారీ వరదల కారణంగా కొట్టుకొచ్చి ప్రకాశం బ్యారేజీ గేట్లకు అడ్డం పడిన పడవల తొలగింపు ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది. అయితే, ఈ పడవలను తొలగించడం కష్టంగా మారింది. ఇప్పటి వరకు దశలవారీగా ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం లేకుండా పోయింది. దీంతో.. కొత్త ప్లాన్ వేసి ఆ పడవలను తొలగించాలని అబ్బులు టీమ్ ప్రయత్నిస్తోంది. ఇవాళ (మంగళవారం) కావడి మంత్ర వ్యూహం చేపట్టింది.

వారు చేపట్టిన కావడి మంత్రం వ్యూహం ఫలిస్తోంది. దీంతో ప్రకాశం బ్యారేజ్ వద్ద ఓ బోటు పైకి లేచింది. కావడి బొట్లు నెమ్మదిగా ముందుకు లాగుతున్నారు. ఒక బోటును ఒడ్డుకు తీసుకువచ్చేందుకు అబ్బులు టీం సభ్యులు ప్రయత్నం చేస్తున్నారు. బ్యారేజీ వద్ద నుంచి బండ రాళ్లు దాటి ముందుకు అబ్బులు టీం సభ్యులు తీసుకువచ్చారు. సూయుజ్ గేట్లు వద్ద సేఫ్టీ వాల్ ఉన్న కారణంగా వ్యూహం మార్చారు. సేఫ్టీ వాల్ దెబ్బ తినకుండా వేరే విధానం అమలు చేసి బోట్స్ బయటకు తీయాలని నిర్ణయం తీసుకున్నారు. భారీ కార్గో బోట్లపై టన్ను బరువు ఉన్న గడ్డర్లను వెల్డింగ్ చేసి మునిగిన బోట్‌ను పైకి లేపారు. అయితే మరోవైపు .. వాటర్ లోడింగ్ ప్లాన్ అమలు చేసి బయటకు తీసుకురావాలని ప్రయత్నిస్తున్నారు. ఇందుకోసం గొల్లపూడి నుంచి ఆరు కార్గో పడవలను రప్పించి.. వాటిలో రెండింటిని పూర్తిగా నీటిలో నింపి పడవలకు లాక్ చేయనున్నారు. నదిలో చిక్కుకున్న పడవ నీటిలో మునిగిపోవడంతో రెస్క్యూకి ఆటంకం కలిగింది. లాగే కోర్డ్ రోప్, క్రేన్‌పై బరువు పెరుగుతోంది. గేట్లకు అడ్డం పడిన పడవను ప్రకాశం బ్యారేజీ వద్ద నుంచి పది అడుగులు ముందకు తీసుకువచ్చారు. అయితే, నీట మునిగిన పడవను కూడా బయటకు తీసేందుకు రెస్క్యూటీమ్ ప్రయత్నాలు చేస్తోంది. అండర్ వాటర్ ఆపరేషన్ ఇంకా పూర్తి కాలేదు. నీటిలో ఒత్తిడి ఎక్కువగా ఉండటంతో బోటును డైవింగ్ టీమ్ పూర్తిగా కట్ చేయలేకపోతోంది . ప్రవాహ ఉధృతి కూడా డైవర్లకు ఇబ్బందిగా మారింది. కట్ చేసిన రంధ్రాల నుంచి పడవలోకి నీరు చేరుతోంది. దీంతో కటింగ్ ప్రక్రియను నిలిపివేసి.. భారీ రోప్ సహాయంతో ఒడ్డుకు లాగే ప్రయత్నం చేస్తున్నారు. అయితే, ఇక్కడా సమస్యే ఎదురవుతోంది. పొజిషన్ నుంచి పడవలు అస్సలు కదలడం లేదు. దీంతో నయా ప్లాన్‌కు అబ్బులు టీమ్ సభ్యులు శ్రీకారం చుట్టారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా అటు కృష్ణా నది.. ఇటు బుడమేరు.. మరోవైపు మున్నేరు ఉప్పొంగి ప్రవహించాయి. దీంతో విజయవాడ పరిసర ప్రాంతాలు నీట మునిగాయి. ఇక నీటి ప్రవాహ ధాటికి ఒడ్డున నిలిపిన భారీ పడవలు సైతం కొట్టుకొచ్చాయి. ఓ మూడు భారీ సైజు పడవలు కొట్టుకొచ్చి ప్రకాశం బ్యారేజీ గేట్లకు అడ్డం పడ్డాయి. దీంతో నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడింది. ఈ పడవలను తొలగించేందుకు ప్రభుత్వం అబ్బులు టీమ్‌ను ఏర్పాటు చేసింది. అబ్బులు టీమ్ ఈ పడవలను తొలగించేందుకు ముమ్మరంగా ప్రయత్నిస్తోంది.

# గ్రామాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

## - అందరి సహకారంతో గ్రామాలలో స్వచ్ఛత
## - కొండిబ గ్రామపంచాయతీ కార్యదర్శి కొర్రా దామోదర్

అనంతగిరి తెలంగాణ ముచ్చట్లు : గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కొండిబ గ్రామ సచివాలయం కార్యదర్శి కొర్రా దామోదర్ అన్నారు. మంగళవారం స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా అనంతగిరి మండలంలోని కొండిబ పంచాయితీ కొదమగుడా గ్రామాల్లో స్థానిక సచివాలయం సిబ్బంది ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో భారీ ర్యాలీలు నిర్వహించి, పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత అందరిపైన ఉందని, వ్యక్తిగత శుభ్రత ఎంత ముఖ్యమో పరిసరాల పరిశుభ్రత అంతే ముఖ్యమని అన్నారు. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు పరిసరాల పరిశుభ్రత గాంధీ గారి ఆశయ సాధన గొప్ప పథకం స్వచ్ఛభారత్ అన్నారు. అనంతరం పర్యావరణ పరిరక్షణకు గ్రామ పరిసర ప్రాంతాలలో మొక్కలను




నాటారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, భానుమూర్తి, నగేష్, కృష్ణ, స్వరూప, నవీన్, లక్ష్మి ఏఎన్ఎం వరలక్ష్మి, ఎమ్మెల్హెచ్ పి రజిని, ఆశా వర్కర్లు, అంగన్వాడి వర్కర్లు, విద్యార్థులు, గ్రామస్తులు క్లాప్ మిత్రలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ మంత్రి లోకేష్‌తో కలిసిన పాడేరు, అరకు ఇంచార్జీలు



అల్లూరి జిల్లా పాడేరు తెలంగాణ ముచ్చట్లు : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర విద్యాశాఖ, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ను పాడేరు నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి అరకు నియోజకవర్గం ఇంచార్జి సివేరి దున్నదొర అమరావతి సచివాలయ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఇటీవల కురిసిన భారీ వర్షాల గిరిజన ప్రాంతంలో కొన్ని ప్రాంతాల్లో కొండ చరియాలు విరిగిపడి గిరిజనులు మృతి చెందడం అనేకమంది గృహాలు కూలిపోవడం, పంట పొలాలు సైతం ముంపుకు గురికావడంపై పళ్ళ శ్రీనివాస్ నారా లోకేష్‌తో చర్చించారు. నష్టపోయిన బాధితులకు పరిహారం వీలైనంత త్వరగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అంతేకాకుండా నియోజకవర్గంలో నెలకొన్న వివిధ సమస్యలపై వారి దృష్టికి తీసుకు వెళ్లినట్లు మీడియాకు వెల్లడించారు.

# సొంతూరు గణనాథుని నిమజ్జనలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్ జాధవ్


బజార్ హత్నూర్ తెలంగాణ ముచ్చట్లు : బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సొంతూరు రాజురా గ్రామంలో గణేశుని నిమజ్జన ఉత్సవం మంగళవారం రోజు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని గణేశునికి భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. గ్రామస్తులు ఎంతో భక్తి తో 11 రోజుల పాటు గణనాథుడికి పూజలు చేసి ఈరోజు నిమజ్జనం చేశారు. ఈ గ్రామం నెరడిగొండ మండలంలో ఉంది. ఎమ్మెల్యే అనిల్ జాధవ్ స్వగ్రామం పట్ల ప్రేమతో హాజరయి గ్రామస్తులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా 11 రోజుల పాటు పూజించబడ్డ లడ్డును వేలంలో ఎమ్మెల్యే కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం చేపట్టి గ్రామస్తులతో కలిసి గణేషుని ప్రసాదం స్వీకరించారు. ఎమ్మెల్యే అనిల్ జాధవ్ని సన్మానించారు.



# 10 ఏండ్ల తర్వాత జమ్మూ కాశ్మీర్‌లో నేడు తొలి విడత పోలింగ్

## - తొలి విడుత పోలింగ్‌కు సర్వం సిద్ధం

బజార్ హత్నూర్, తెలంగాణ ముచ్చట్లు : జమ్మూ కాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికల తొలి విడత పోలింగ్‌కు రాజకీయాలు ఊపందుకున్నాయి. ఆర్టికల్ 370 రద్దు తర్వాత జరుగుతున్న తొలి అసెంబ్లీ ఎన్నికలు ఇదే కావడం ఉత్కంఠ రేపుతోంది. గతంలో 2014లో ఇక్కడ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ప్రస్తుతం జమ్మూ, కాశ్మీర్ పూర్తి రాష్ట్ర హోదా పొందిన తర్వాత ఎన్నికలు జరుగుతుండటంతో ఆసక్తి రేపుతోంది. 2024 జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల మొదటి దశ అత్యంత ఉత్కంఠగా సాగనుంది. 2019లో ఆర్టికల్ 370 రద్దు, రాష్ట్ర హోదా రద్దు తర్వాత జరుగుతున్న తొలి ఎన్నికలు ఇది. జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల తొలి దశలో 7 జిల్లాల్లోని 24 అసెంబ్లీ స్థానాలకు సెప్టెంబర్ 18 బుధవారం రోజు పోలింగ్ జరగనుంది. ఇందులో 23.27 లక్షల మంది తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నా మొదటి దశలో ఉన్న 24 సీట్లలో 8 సీట్లు జమ్మూ డివిజన్‌లో, 16 సీట్లు కాశ్మీర్ వ్యాలీలో ఉన్నాయి. గరిష్టంగా 7 సీట్లు అనంత్‌నాగ్ జిల్లాలో, పుల్వామాలో 4, కుల్గామ్‌లో 3, కిష్త్వార్, దోడా, షోపియాన్, రాంబన్ జిల్లాల్లో రెండేసి నియోజక వర్గాల్లో పోలింగ్‌కు ఎన్నికల సంఘం అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. దోడా, రాంబన్, కిష్త్వార్ జిల్లాలు జమ్మూ డివిజన్‌లో ఉండగా, అనంతనాగ్, పుల్వామా, కుల్గాం, షోపి యాన్ కాశ్మీర్ డివిజన్‌లో ఉన్నాయి. తొలి దశలో 219 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. వీరిలో 9 మంది మహిళలు, 92 మంది స్వతంత్ర అభ్యర్థులు ఉన్నారు.పుల్వామాలోని పాంపోర్ సీటులో అత్యధికంగా 14 మంది అభ్యర్థులు ఉన్నారు.అదే సమయంలోఅనంత్‌నాగ్‌లోని బిజ్‌బెహారా స్థానంలో కేవలం ముగ్గురు అభ్యర్థుల మధ్య ఎన్నికల పోరు నెలకొంది.



తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

సేవ పక్షోత్స వాలు బాగంగా బీజేపి ఆధ్వర్యంలో కొత్త పాడేరు గ్రామంలో

# దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదిన సందర్భంగా వృద్దులకు దుప్పట్టులు పంపిణీ కార్యక్రమం



పాడేరు తెలంగాణ ముచ్చట్లు : అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండల కొత్త పాడేరు గ్రామంలో మన దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ74వ జన్మదిన సందర్భంగా బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉ మామహేశ్వరరావు ఆధ్వర్యంలో 50 వృద్ధులకు దుప్పట్టులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ సెప్టెంబర్17 నుండి అక్టోబర్ 2వరకు అనేక సేవ కార్యక్రమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు వృద్దులకు దుప్పట్టులు పంపిణీ చేయడం జరిగిదాని ముందుగా నరేంద్రమోదీ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తు ఇంకా దేశ, ప్రజలు కోసం మోదీ సేవలు చేయాలని కొరదమైనది. ఆయన ప్రధానమంత్రి అయిన తర్వాత ప్రపంచంలో మన దేశ విశ్వ గురు నిలపాలని అయన ఆశయాన్ని సాధాని మన అందరు సహకరించలి అని కోరారు. ఆయన ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి పేద,లబ్ధిదారులకు అందేలా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కురుసా రాజారావు, రాష్ట్ర యువ మోర్చా కార్యవర్గ సభ్యులు మినుములు గోపాల్ పాత్రుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి సల్ల రామకృష్ణ, యువ నాయకులు నండోలి మహేష్, రాష్ట్ర గిరిజన మోర్చా సోషల్ మీడియా కో కన్వీనర్ నందోలి శివ కుమార్, పాడేరు మండల అధ్యక్షులు పాంగి రవి చంద్ర, హుకుంపేట మండల వంతల గసన్న, కళ్యాణ్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుంతలో పడి మరణించిన బాలిక సంజన కుటుంబాన్ని ఆదుకోవాలి

## - రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న



బజార్ హత్నూర్,తెలంగాణ ముచ్చట్లు : బజార్ హత్నూర్ మండలంలోని పిప్పిరి గ్రామం వద్ద గుంతలో పడి మరణించిన ఛత్తీస్గడ్ రాష్టంకు చెందిన సంజన కుటుంబంను ఆర్థికంగా ఆదుకోవాలని ఆదిలాబాద్ జిల్లా రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న ఒక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. మంగళ వారం రోజు ఆ కుటుంబం ఉంటు న్న ప్రదేశంకు వచ్చి కుటుంబంను పరామ ర్శించిన పిదప ప్రకటన విడుదల చేశారు. ఆయన వెంట ఆశిష్, వినోద్, మారుతీ తదితరులు ఉన్నారు.

# పాడేరు ప్రధానమంత్రి నరేంద్రమోదీ 74 వ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటిన పాడేరు బీజేపీ నేతలు



పాడేరు, తెలంగాణ ముచ్చట్లు : ప్రధానమంత్రి శ్రీ నరేం ద్రమోదీ 74 పుట్టినరోజు పురస్కరించుకుని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు సేవా మొక్కలు నాటడం, ఆసుపత్రిలో రొట్టెలు పళ్ళు, రక్త దానం, కార్యక్ర మాలు, స్వచ్ భారత్, కార్యక్రమాలు నిర్వహిచాలి అని బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక పిలుపునిచ్చారు. మంగళ వారం పాడేరు జిల్లా కేంద్రంలో సేవా కార్యక్రమాలులో బాగంగా పాడేరు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ, సీనియర్ బీజేపీ నాయకులు కుడుముల వెంకట రమణ ఆధ్వర్యంలో 284 కొత్తపాడేరులో, 274,275 గుడివాడ వార్డులో, కొత్తపాడేరు వార్డుల్లో మొక్కలు రవికుమార్ పెనుమాక పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రవికుమార్ పెనుమాక మాట్లాడుతూ దేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రపంచంలో అత్యధిక ప్రజా ఆధరణ కలిగిన నరేంద్రమోదీ దేశంలో విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకుని దేశం అభివృద్ధి దిశగా ముందుకు తీసుకుని వెళు _న్నారు అని అన్నారు. ఆయన జన్మదినం సందర్భంగా ప్రతీ ఒక్కరు ప్రతి కార్యకర్తలు మొక్కలు నాటడం, రక్తదానం, ఆసుపత్రిలో రొట్టెలు పళ్ళు పంపిణీ స్వచ్ భారత్ వంటి సేవా కార్యక్రమాలు చేయాలని అన్ని ప్రాంతాల్లో మొక్కలు నాటాలని రవికుమార్ పెనుమాక బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పాడేరు సభ్యత్వ ఇంచార్జి కుడుముల వెంకట రమణ, బీజేపీ పాడేరు మండల అధ్యక్షుడు పాంగి రవిచంద్ర, మహిళలు తదితరులు పాల్గొని మొక్కలు నాటారు.

# పెరియార్ బాట హేతువాదము

## - ఘనంగా పెరియార్ జయంతి వేడుకలు



పలమనేరు,తెలంగాణ ముచ్చట్లు : చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం వి.కోట మండలంలో పెరియార్ రామస్వామి145వ జయంతి ఉత్సవాన్ని దళిత ఐక్య కార్య చరణ సమితి, హేతువాద సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..అంటరానితనం నిర్మూలన కోసం అలుపెరుగని పోరాటం చేసిన వీరుడు పెరియర్ అన్నారు... దక్షిణ భారతదేశ ప్రజలను రాక్షసులుగా చిత్రీకరించే మనుధర్మ పురాణాలను మంట గలపాలన్న ఆయన ఆదేశాలు ప్రతి ఒక్కరు ఆచరించాలన్నారు. మూడవి శ్వాసాలను వదిలి హేతువాదం వైపు ప్రజలు నడవాలని పెరియార్ పోరాడిన తీరును వారు కొనియాడారు. బహుజనుల సమానత్వం కోసం ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేసుకున్నారు. దక్షిణ భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన ఏకైక వ్యక్తి అన్నారు. దక్షణ ఆసియా సోక్రటీస్గా ప్రపంచం ఆయనకు గుర్తింపు ఇవ్వడం గర్వకారణమన్నారు.మూఢనమ్మకాలు రూపుమాపి.. హేతు వాదంతో ప్రజలు ముందుకెళ్లడమే ఆయన కు ఘనమైన నివాళులని తెలిపారు. ఈ కార్యక్రమంలో హేతువాద సంఘం నాయకులు గిరిబాబు, బాస్ నాయకులు గణపతి, దొరస్వామి, వినోద్, దళిత ఐక్య కార్యచరణ సమితి అధ్యక్షులు శివరాం, సురేంద్ర సుబ్రహ్మణ్యం, బలిజ అభ్యుదయ సంఘం నాయకులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# జర్ర కొండలో గాలికుంటు వ్యాధి వ్యాక్సినేషన్ కార్యక్రమం



హుకుంపేట తెలంగాణ ముచ్చట్లు : అల్లూరి జిల్లా, హుకుంపేట మండలంలోని, జర్రాకొండ పంచాయితి, జర్రకొండ గ్రామంలో గాలి కుంటు వ్యాధి వాక్సినేషన్ చెయ్యడం జరిగింది. రైతులను ఉద్దేశించి బాకూరు, పశు వైద్యశాల పశు వైద్యాధికారి డాక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ వ్యాధి నిర్ధారణ గూర్చి 13 పశువులకు రక్త పరీక్ష చెయ్యడం జరిగింది. అనంతరం సుమారు 130 పశువులకు గాలి కుంటు టీకాలు వేయడం జరిగింది. అయితే మన వాడుక భాషలో దీన్ని గెట్ట జడుపు, డెక్క జడుపు వ్యాధి అంటారు. ఇది రాకుండా ఉండాలంటే ముందస్తుగా ఈ గాలి కుంటు టీకాలు వేసుకో వడం తప్పని సరి, అనీ చెప్పారు. అయితే గ్రామ ప్రజలు మాత్రం చాలా సంతోషం వ్యక్తం చేశారు. ఎందుకంటే ఏ నాడు కూడా పశువు లకు టీకాలు అందించడం లేదు. మా ది ఇంత మారు మూల గ్రామం అయిన కూడా బాకూరు హాస్పిటల్ పరిదిలో గల సిబ్బంది వచ్చి వ్యాక్సిన్ అందించడం చాలా సంతోషమని తెలియ పరచారు. మాకు ఇలానే ప్రతి వ్యాక్సిన్ కూడా అందిస్తే పశువులు ఆరోగ్యం ఉంచుకోవడం జరుగుతుందన్నారు.డాక్టర్ వరప్రసాద్తో పాటు సిబ్బంది సన్యాసి రాజు, బుజ్జి బాబు, దొన్ను, సునీల్, సోమ, శేఖర్, పాల్గొన్నారు.

# క్విజ్ పోటీల విజేతలకు బహుమతులు అందజేత




అనకాపల్లి తెలంగాణ ముచ్చట్లు :అనకాపల్లి జిల్లా విద్యార్థి దశ నుంచి వ్యాధుల, ఇతర రోగాల పట్ల అవగాహన పెంచుకోవాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి Dr. MSVK బాలాజీ అన్నారు. సోమవారం జిల్లా స్థాయిలో చదువుతున్న 8,9 తరగతుల విద్యార్థులకు యూత్ ఫెస్ట్ కార్యక్ర మంలో భాగంగా క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో విజేతలైన మున్సిపల్ టౌన్ గర్ల్స్ హైస్కూల్ విద్యార్థులకు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి Dr. MSVK బాలాజీ చేతులు మీదుగా బహుమతులు అందించారు. వీరిలో ప్రథమ బహుమతి సంతోషి లక్ష్మి, ద్వితీయ బహుమతి నందిని తృతీయం బహుమతి లిఖిత, వారికి దక్కాయి. దీంతో వీరికి ప్రశంస పత్రాలు మరియు నగదు బౌమతులు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి Dr. MSVK, బాలాజీ అంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ CPM, రామచందర్ CSO Dr.స్పందన, మరియు పి పి టి సి కౌన్సిలర్ వరప్రసాద రాజు గారు మరియు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు మరియు ఇతర ఉపాధ్యులు పాల్గొన్నారు.

# చట్రపల్లి క్షతగాత్రులకు పరామర్శించిన పాడేరు ఎమ్మెల్యే వైఎస్ఆర్సీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు



పాడేరు తెలంగాణ ముచ్చట్లు : పాడేరు నియోజకవర్గం జీ.కే వీధి మండలం చట్రపల్లి వరద బాధిత క్షతగాత్రులకు ఈరోజు శాసన సభ్యులు మత్స్య రాస విశ్వేశ్వర రాజు విశాఖపట్నం కేజీహెచ్ హాస్పిటల్లో వార్డులకు వెళ్లి చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులు గురించి వైద్యులకు అడిగి తెలుసుకున్నారు. చికిత్స పొందుతున్న ఐదుగురు క్షతగాత్రులకు తన సొంత నిధులతో ఆర్థిక సహాయం అందజేసి భరోసా ఇచ్చారు. వైద్యులతో మాట్లాడుతూ క్షతగాత్రులకు ప్రత్యేక చొరవ తీసుకుని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు ఆదేశించారు. అనంతరం కే.జి.హెచ్ బయట విలేకరులతో శాసన సభ్యులు మాట్లాడుతూ ఏజెన్సీలో వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. జీ.కే.వీధి మండలం చట్రపల్లి, నిమ్మచెట్టు, మాదిమళ్ళు తదితర గిరిజన గ్రామాలు ఇటీవల సంభవించిన వరదలతో పూర్తిగా అతల కుతలం అయిందని గిరిజనులు పూర్తిగా నిరాశ్రయులయ్యారని నేటికీ వారిని ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు. మైదాన ప్రాంతంలో ఏ చిన్నపాటి సంఘటన జరిగినా వేగంగా స్పందించే అధికారులు గిరిజన ప్రాంతాల్లో మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని దీంతో గిరిజనులకు న్యాయం జరగటం లేదన్నారు. చట్రపల్లి భాదితులు విశాఖ కేజీహెచ్లో చికిత్స పొందుతున్నప్పటికీ నేతికి అధికార పార్టీ ప్రజాప్రతినిధులు ఎవరు వెళ్లి పరామర్శించకపోవడం విచారకరమన్నారు. బాధితులకు నేటికీ పైసా పరిహారం కూడా అందకపోవడం ప్రభుత్వ పనితీరుకు అద్దం పడుతుందన్నారు.

# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



కూర్మన్నపాలెం,తెలంగాణ ముచ్చట్లు : కణితి విశ్వబ్రాహ్మణ వీధి, శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి ఆరాధనా మందిరంలో, కణితి విశ్వ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యం లో, విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ చిత్ర పటం వద్ద పూజలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోమటి శ్రీనివాస రావు పాల్గొని విశ్వకర్మ భగవానుడు కీ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కోమటి శ్రీనివాస రావు మాట్లాడు తూ విశ్వాన్ని సృష్టించిన దేవుడు విశ్వకర్మ భగవానుడు అని అన్నారు. విశ్వకర్మలు అందరూ, విశ్వ భగవానుడి వారసులని అన్నారు. విశ్వకర్మ సోదరులు అన్ని రంగాల్లో తమ నైపుణ్యాన్ని చాటుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక మండల అధ్యక్షుడు బొడ్డ గోవింద్, చిత్రాడ వెంకట రమణ, సామోజు నాగేశ్వరావు, కణితి నాగేశ్వరావు, కొమ్మోజు శేషు, వరహాలు,కోమటి రమాదేవి, శృంగవరపు భ్రమ్మాజీ, చెబోలు శ్రీనివాస్, అలమండ విశ్వనాథ్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సినిమా న్యూస్



# త్రివిక్రమ్ పై పూనమ్ మరో ట్వీట్.. అలా పెట్టిందేంటి?




హీరోయిన్ పూనమ్ కౌర్ గురించి అందరికీ తెలిసిందే. హైదరాబాద్ లో పుట్టి పెరిగిన ఆమె.. తెలుగులో వరుస సినిమాల్లో నటించి మెప్పించింది. ఇప్పుడు కొన్నాళ్లుగా సినిమాలకు దూరంగా ఉంటుంది. కానీ సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్ గా ఉంటోంది. వివిధ విషయాల్లో స్పందిస్తూ ఉంటోంది. సామాజిక అంశాలపై తనదైన శైలిలో పోస్టులు పెడుతుంటోంది. అప్పుడప్పుడు సంచలన ట్వీట్స్ చేస్తుంటోంది. సినిమాలు చేయకపోయినా.. నిత్యం వార్తల్లో నిలుస్తూనే ఉంటోంది. అయితే టాలీవుడ్ లో ప్రస్తుతం జానీ మాస్టర్ పై లైంగిక వేధింపుల ఆరోపణలు హాట్ టాపిక్ గా మారిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో స్పందించిన పూనమ్.. జానీని మాస్టర్ అని పిలవకండని ట్వీట్ చేసింది. అలా పిలవాలంటే కనీసం గౌరవం ఉండాలంటూ రాసుకొచ్చింది. ఆ తర్వాత సంచలన ట్వీట్ పెట్టింది. ఇప్పటికే డైరెక్టర్ త్రివిక్రమ్ పై అనేక ఆరోపణలు చేసిన పూనమ్.. ఇప్పుడు మరోసారి ట్వీట్ చేసింది. కొన్నిసార్లు ఇన్ డైరెక్ట్ కామెంట్లు చేసినా.. ఇప్పుడు పేరు కూడా మెన్షన్ చేసింది. “త్రివిక్రమ్ శ్రీనివాస్ పై ఇప్పటికే మా అసోసియేషన్ లో ఫిర్యాదు చేశాను. కానీ నాతోపాటు చాలామందికి పొలిటికల్ బ్యాక్ గ్రౌండ్ లేకపోవచ్చు. దీంతో నా ఫిర్యాదును తిరస్కరించారు. ఆ తర్వాత నేను పెద్దలకు కూడా ఫిర్యాదు చేశాను. ఇప్పుడైనా త్రివిక్రమ్ ను ప్రశ్నించాలని పరిశ్రమ పెద్దలను కోరుకుంటున్నాను” అంటూ రాసుకొచ్చింది. ప్రస్తుతం పూనమ్ ట్వీట్ సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ గా మారింది. నెటిజన్లు ఒక్కొక్కరు ఒక్కోలా రెస్పాండ్ అవుతూ కామెంట్లు పెడుతున్నారు. రీసెంట్ గా ఏపీలో జరిగిన గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ సీక్రెట్ కెమెరాల విషయంలో స్పందించి.. ట్వీట్ లో త్రివిక్రమ్ పేరును ప్రస్తావించింది పూనమ్. త్రివిక్రమ్ తో ఉన్న వివాదాన్ని ఆయనకు సంబంధం లేని విషయంలో అప్పుడు రాజేసింది. అమ్మాయిలకు సలహాలు ఇస్తూ.. ఓ కామెంట్ కు త్రివిక్రమ్ ను నిజం చెప్పమని అడగండని రిప్లై చేసింది. ఇంతకుముందు కూడా పలుమార్లు పూనమ్.. పవన్ కళ్యాణ్ తోపాటు త్రివిక్రమ్ పై అనేక ఆరోపణలు చేసింది. అయితే త్రివిక్రమ్ ఎలాంటి వాడో, ఆయన చెడు స్వభావం ఏంటో తనకు తెలుసు అని ఓసారి ఆరోపించింది. మగవారి ఇగో కోసం ఆయన సపోర్ట్ చేస్తారని తనకు తెలుసని చెప్పింది. తాను అనుభవంతో మాట్లాడుతున్నానని తెలిపింది. త్రివిక్రమ్ దగ్గరకు వెళ్లి తనకు ఆయన ఏం చేశాడో అడగండని అనింది. తాజాగా ఆయనపై ఫిర్యాదు ఇచ్చానని తెలిపింది. జానీ మాస్టర్ వ్యవహారం చర్చనీయాంశంగా మారిన టైమ్ లో పూనమ్.. త్రివిక్రమ్ ను పేరు తీసుకురావడం మరో హాట్ టాపిక్ అవుతోంది.

# దేవర ఓపెనింగ్స్.. ఇది బిగ్ బూస్టప్



టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్, మాస్ డైరెక్టర్ కొరటాల శివ కాంబోలో తెరకెక్కుతున్న దేవర పార్ట్-1.. మరో పది రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే వీరి కాంబోలో వచ్చిన జనతా గ్యారేజ్.. మంచి హిట్ గా నిలిచింది. ఇప్పుడు దేవరపై వరల్డ్ వైడ్ గా అటు సినీ ప్రియుల్లో.. ఇటు తారక్ అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఎప్పుడెప్పుడు సినిమా రిలీజ్ అవుతుందా అని అంతా ఎదురుచూస్తున్నారు. అయితే రిలీజ్ కు ముందే ఎన్నో రికార్డులను క్రియేట్ చేస్తోంది దేవర. మరెన్నో రికార్డులను తిరగరాస్తోంది. ఇప్పటికే ఓవర్సీస్ లో అడ్వాన్స్ బుకింగ్స్ మొదలవ్వగా.. మిలియన్స్ లో టికెట్స్ సేల్ అవుతున్నాయి. ఇప్పటి వరకు జరగని రీతిలో ప్రీ సేల్స్ అవుతున్నాయి. దీంతో విడుదలకు ముందే ప్రీ బుకింగ్స్ ద్వారా కోట్ల రూపాయలను ఆర్జిస్తోంది దేవర. ఇప్పుడు తెలుగు రాష్ట్రాల సినీ ప్రియులు.. కూడా అడ్వాన్స్ బుకింగ్స్ కోసం వెయిట్ చేస్తున్నారు. అదే సమయంలో తెలంగాణ వ్యాప్తంగా ఆరు షోలు వేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. దీంతో రాష్ట్రంలోని 15కి పైగా స్క్రీన్లలో అర్ధరాత్రి ఒంటి గంట షోలు పడనున్నాయని సంబంధిత వర్గాలు తెలిపాయి. అవన్నీ సింగిల్ స్క్రీన్లేనని చెప్పాయి. మిగతా సింగిల్ స్క్రీన్లు, మల్టీప్లెక్స్ లలో ఉదయం 4 గంటలకు షోలు వేయనున్నారని పేర్కొన్నాయి. దీంతో ఇప్పుడు ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయిలో దేవర ఓపెనింగ్స్ సాధించేందుకు ఒంటి గంట షోలు.. పెద్ద బూస్టప్ గా మారుతాయని ట్రేడ్ పండితులు ఇప్పుడు చెబుతున్నారు. సినిమాపై అంచనాలు భారీగా ఉండడం.. మేకర్స్ వేరే లెవల్ లో ప్రమోషన్స్ చేస్తుండడం.. మిడ్ నైట్ షోలకు సూపర్ రెస్పాన్స్ వస్తుందని అంటున్నారు. అదే సమయంలో ఫ్యాన్స్.. ఈగర్లీ వెయిటింగ్ అని కామెంట్లు పెడుతున్నారు. రచ్చ రచ్చ పక్కా అని చెబుతున్నారు. కొరటాల శివ దర్శకత్వం వహించిన దేవర పార్ట్-1 జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తోంది. ఈ సినిమాతోనే టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇస్తుంది. బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ విలన్ గా కనిపించనున్నారు. అజయ్, శ్రీకాంత్, ప్రకాష్ రాజ్ సహా పలువురు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# విరాట్ - అనుష్క, చరణ్ - ఉపాసన.. ఇప్పుడు రణ్‌వీర్ - దీపిక



బాలీవుడ్ స్టార్ కపుల్ రణ్ వీర్ సింగ్, దీపికా పదుకునే ఇటీవలే తల్లిదండ్రులు అయిన విషయం తెల్సిందే. ఆడ బిడ్డకు జన్మనిచ్చిన దీపికా పదుకునే ఇటీవలే ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయింది. సాధారణంగా సెలబ్రెటీలు తమ పిల్లలను మీడియా కంట పడకుండా జాగ్రత్త పడుతూ ఉంటారు. కొన్ని రోజుల తర్వాత వారే స్వయంగా సోషల్ మీడియా ద్వారా వారి పిల్లల ఫోటోలను షేర్ చేయడం మనం చూస్తూ ఉంటాం. కానీ కొందరు స్టార్ కపుల్ మాత్రం ఏళ్లకు ఏళ్లు తమ పిల్లలను మీడియా కంట పడకుండా జాగ్రత్త పడుతున్నారు. ఇప్పటి వరకు విరాట్ - అనుష్క, చరణ్ - ఉపాసన పిల్లల ఫోటోలు బయటకు రాలేదు. విరాట్, చరణ్ దంపతుల మాదిరిగానే రణవీర్ సింగ్ దంపతులూ తమ పాప ఫోటోను బయటకు వెళ్లకుండా జాగ్రత్త పడుతున్నారు. ఇటీవల దీపికా పదుకునే ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన సమయంలో ముందు గేటు నుంచి కాకుండా ఆసుపత్రికి వెనుక వైపు ఉన్న గేటు నుంచి వెళ్లింది. మీడియా కంట పడకుండా దీపికా ను వెనుక నుంచి రణ్‌వీర్ సింగ్ తీసుకు వెళ్లాడట. మీడియా వారితో స్వయంగా రణ్‌వీర్ సింగ్ మాట్లాడి తమ కూతురు ఫోటోలను మీడియా లో రాకూడదని భావిస్తున్నాం. కనుక పాప తో బయటకు వచ్చిన సమయంలో మీడియా వారు ఫోటోలు తీయవద్దని విజ్ఞప్తి చేయడం జరిగిందట. దీపికా పదుకునే ఇటీవలే ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అవ్వడంతో పాటు, తల్లి బిడ్డ క్షేమం అంటూ అధికారిక ప్రకటన రావడంతో మీడియా వారితో పాటు ఆమె ఫ్యాన్స్ అంతా బేబీ ఫోటోలతో పాటు, డెలివరీ అనంతరం దీపికా పదుకునే లుక్ ఎలా ఉంటుంది అనే విషయాన్ని గురించి చర్చించుకుంటున్నారు. ఆసుపత్రి నుంచి బయటకు వచ్చిన సమయంలో మీడియా వారు ఆమెను కెమెరాల్లో బంధించాలని భావించినప్పటికీ వెనుక గేటు నుంచి ఆమె వెళ్లి పోవడంతో అది సాధ్యం కాలేదు. పైగా రణ్‌వీర్ సింగ్ మీడియాకు ఇప్పట్లో పాప ఫోటో, దీపికా ఫోటోలు తీయవద్దని రిక్వెస్ట్ చేశాడు. దాంతో ఇప్పట్లో తల్లి బిడ్డలను చూసే అవకాశం లేదు. స్టార్స్ పిల్లలు అంటే చూడాలని ప్రతి ఒక్కరికీ ఉంటుంది. అలా ఇప్పటికే విరాట్ కోహ్లీ - అనుష్క, చరణ్ - ఉపాసన దంపతుల పిల్లల ఫోటోలు సోషల్ మీడియా ద్వారా కొందరు లీక్ చేయడం, అవి వైరల్ అవ్వడం కామన్ గా చూస్తూ ఉంటాం. చాలా మంది సెలబ్రెటీలు ఏదో ఒక రూపంలో పిల్లల ఫోటోలు బయటకు లీక్ అవుతాయి. కనుక మనమే అధికారికంగా రిలీజ్ చేస్తే పోయేది ఏముంది అనుకుంటారు. కానీ రణ్‌వీర్ సింగ్ - దీపికా పదుకునే దంపతులు మాత్రం ఇప్పట్లో తమ బేబీ లుక్ ని రివీల్ చేయకూడదని ఫిక్స్ అయినట్లుగా ఉన్నారు. అందుకే మీడియాతో ప్రత్యేకంగా మాట్లాడి రణ్‌వీర్ సింగ్ విజ్ఞప్తి చేయడం జరిగింది.

# ఆ కారణంగానే నా బంగ్లా అమ్మేసాను

ఇటీవల కంగనా రనౌత్ ముంబై బాంద్రాలోని పాలి హిల్ ప్రాంతంలోని బంగ్లాను అమ్మినట్లు వార్తలొచ్చిన సంగతి తెలిసిందే. సడెన్ గా ఆమెకు డబ్బు అవసరం పడటంతో సినిమా కోసం 32 కోట్లకు అమ్మేసినట్లు నెట్టింట ప్రచారం సాగింది. తాజాగా ఈ ప్రచారంపై కంగన స్పందించింది. %-%అవును అమ్మిన మాట వాస్తవమే. నా దృష్టిలో ఆస్తులనేవి అవసరమైన సమయంలో ఆదుకునేవి. నేను స్వీయా దర్శకత్వంలో నిర్మించిన %-%ఎమర్జెన్సీ%-% విడుదల కావాల్సి ఉంది. కానీ అది విడుదల కాలేదు. దీంతో బంగ్లాను అమ్మక తప్పలేదు%-% అని అంది. %-%ఎమర్జెన్సీ%-% రిలీజ్ విషయంలో కంగన ఇబ్బందులో పడుతోన్న సంగతి తెలిసిందే. సినిమాలో వివాదాస్పద అంశాలున్నాయంటూ సెన్సార్ కూడా రిలీజ్ అవ్వడానికి వీల్లేదంటూ బ్రేకులు వేసింది. లేదంటే సెప్టెంబర్ తొలి వారంలోనే రిలీజ్ అవ్వాల్సి ఉంది. అప్పటి నుంచి సెన్సార్ నుంచి ఎమర్జెన్సీని బయటకు తెచ్చే ప్రయత్నాలు చేస్తోంది. అలాగే పార్లమెంట్ సమావేశాల్లో కూడా ఓటీటీ లో రిలీజ్ అయ్యే కంటెంట్ కి సెన్సార్ షిప్ అవసరమని డిమాండ్ చేసారు.%-% యూట్యూబ్ వంటి మాధ్యమాలు పిల్లలు చూస్తున్నారు. ఈ విషయంలో నేను భయపడుతున్నా. ఇది ఆందోళన కలిగించే విషయం.

EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY BOLLEPAKA RAJESH,PRINTED AT AMULYA PUBLICATIONS & PRINTERS GRAPHICS,H-NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA,DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151.“PUBLISHED AT H.NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA, DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151.EDITOR : BOLLEPAKA RAJESH,RNI: TELTEL/2023/88710,“CELL:9493669669, MAIL ID:telanganamuchatlu.in@gmail.com,Website:telanganamuchatlu.in